వేదాంతభేరి

నవంబరు 2023

వెల. 10/-

08-10-2023వ తేదీ నుండి వారం రోజులు శ్రీకాళహస్తి మూత్యాలమ్మగుడి కళ్యాణమండపంలో పూజ్యశ్రీ సర్వాత్మానందగిరి స్వాములవారు. రాజావిద్యా రాజగుహ్య యోగముపై ప్రవచన చేయుట

శ్రోతలు

ॐ వేదాంతభేరి ॐ

సంస్థాపకులు : శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

సంపుటము : 57 నవంబర్ 2023 సంచిక : 11

సంపాదకులు

శ్రీ విద్యాస్వరూపానందగిరి స్వాములవారు

సంపాదక మండలి

శ్రీ సంపూర్ణానందగిరి స్వాములవారు

శ్రీవిజయానంద బ్రహ్మచారి

కె.ఈశ్వర్

డాక్టర్ కె.సర్వోత్తమరావు, ఎం.ఏ., పిహెచ్.డి.,

శాశ్వత పోషక చందా రూ. 3000/- అంతకుమించి

సంవత్సర చందా రూ. 100/-లు , విడి సంచిక రూ. 10/-లు

విదేశాలకు సంవత్సర చందా (ఎయిర్ మెయిలు) 25 డాలర్లు

చందా పంపవలసిన అడ్రసు : శ్రీ శుకబ్రహ్మాశ్రమము

స్వామి విద్యాప్రకాశానంద నగర్,
శ్రీ శుకబ్రహ్మాశ్రమము (పోస్టు)
శ్రీకాళహస్తి, పిన్ - 517640
ఫోన్ : 95057 18452

చందాదారులు ఉత్తర ప్రత్యుత్తరాలలో తమ చందా నెంబరు తప్పక వ్రాయవలెను.

Printed & Published by Sri Vidyaswarupanandagiri swami on behalf of Sri Sukabrahma Ashramam and Printed by Harshavardhan at C.N. Printer, TIRUPATI, Andhra Pradesh; Published at Sri Sukabramhasramam, Swami Vidyaprakashananda Nagar, Sri Sukabramhasramam Post,
Srikalahasti-517 640, Tirupati Dist., Andhra Pradesh.
Editor : SRI VIDYASWARUPANANDA GIRI SWAMI

వేదాంతభేరి

ॐ ॐ

అనుష్ఠాన వేదాన్తాన్ని బోధించు మాసపత్రిక

సంపుటము : 57 నవంబర్ 2023 సంచిక : 11

విషయసూచిక

1.	ప్రార్థన	5
2.	తత్త్వజ్ఞానము- శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాములవారు	6
3.	సద్గురు ఉపదేశామృతమ్ - శ్రీ మహర్షి మలయాళ స్వాములవారు	10
4.	గురుగ్రంథ సాహిబ	11
5.	శ్రీరామకృష్ణ బోధామృతం - శ్రీరామకృష్ణ పరమహంస	12
6.	వేదాన్తసారము - శ్రీ స్వస్వరూపానందగిరి స్వాములవారు	13
7.	విశ్వరూప సందర్శనయోగము-24 -శ్రీ సర్వాత్మానందగిరి స్వాములవారు	17
8.	భార్య మైత్రేయికి యాజ్ఞవల్క్యుని బోధ	20
9.	బౌద్ధకథలు - ప్రొఫెసర్ కె.ప్రతాప్,	23
10.	అమృతానుభవము - నైనారు అప్పాస్వామి	26
11.	దేవీమాహాత్మ్యము - డా॥ఎ.తారాలక్ష్మి	27
12.	వినమ్రత అంటే చేతకానితనం కాదు - డా॥ పులివర్తి కృష్ణమూర్తి	30
13.	దివ్యజనని శారదాదేవి ప్రబోధం -శ్రీమతి గంగవరం శ్రీదేవి	33
14.	శ్రవణవిధి- శతావధాని ఆముదాల మురళి	36
15.	శ్రీమదాంధ్ర మహాభాగవతం - ఆచార్య జక్కంపూడి మునిరత్నం	39
16.	వార్తలు	42

ముఖచిత్రం : యాజ్ఞవల్క్యుడు

12-11-2023 దీపావళి
13-11-2023 కేదారగౌరీవ్రతము
17-11-2023 నాగుల చవితి
18-10-2023 నాగ పంచమి
22-11-2023 యాజ్ఞవల్క్య జయన్తి
23-11-2023 సత్యసాయి జయన్తి
26-11-2023 కార్తీక పూర్ణిమ
27-11-2023 గురునానక్ జయన్తి

ఇందులోని వ్యాసముల భావములకు వ్యాస రచయితలే బాధ్యులు

ప్రార్థన

1. ఓం యో బ్రాహ్మణం విదధాతి పూర్వం
యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై ।
తగ్ం హ దేవమాత్మబుద్ధి ప్రకాశం
ముముక్షుర్వై శరణమహం ప్రపద్యే ॥

2. ఓం సత్యం జ్ఞానమనంతం యత్
నిష్కళం నిష్క్రియం పరమ్ ।
అద్వితీయం నిర్విశేషం
బ్రహ్మ తత్సముపాస్మహే ॥

3. ఓం యతః సర్వాణి భూతాని
ప్రతిభాన్తి స్థితాని చ ।
యత్రైవోపశమం యాన్తి
తస్మై సత్యాత్మనే నమః ॥

4. ఓం జ్ఞాతా జ్ఞానం తథా జ్ఞేయం
ద్రష్టా దర్శన దృశ్యభూః ।
కర్తా హేతుః క్రియా యస్మాత్
తస్మై జ్ఞప్త్యాత్మనే నమః ॥

5. ఓం స్ఫురన్తి శీకరా యస్మాత్
ఆనందస్యాంబరేఽవనౌ ।
సర్వేషాం జీవనం తస్మై
బ్రహ్మానందాత్మనే నమః ॥



తత్త్వజ్ఞానము

- శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాములవారు

కైవల్యధామమునకు జీవుని జేర్చగల్గు మహోన్నత సాధన త్రయమగు వాసనా క్షయ, మనోనాశ, తత్త్వజ్ఞానములందు మూడవదియగు తత్త్వజ్ఞానమును గుఱించి యోచించెదము.

ఉన్నదానిని ఉన్నదిగను, లేనిదానిని లేనిదిగను తెలుసుకొనుటయే తత్త్వజ్ఞానము. 'జ్ఞానం సమ్యగవేక్షణమ్' - లెస్సగ జూడగల్గుటయే జ్ఞానమని శ్రుతి భగవతి పేర్కొనుచున్నది. అయితే జనులు లెస్సగ చూచుట లేదాయనిన, చూచుటలేదనియే చెప్పవలసియున్నది. జ్ఞాననేత్రమును సంపాదించనిచో వస్తువు యొక్క నిజతత్త్వము గోచరింపదు. అట్టి జ్ఞాననేత్రము ఏ కొలది మంది మహనీయులకో తప్ప తక్కినవారికి లేదు. అందుచే వారు భ్రమలో చిక్కుకొని ప్రపంచమును వక్రముగ, లేక తలక్రిందులుగ జూచుచు నానా బాధలకు లోనగుచున్నారు.

క్షేత్రక్షేత్రజ్ఞ సమ్మిశ్రితమగు ఈ ప్రపంచమునుండి వారు క్షేత్రజ్ఞుని విడదీయలేక, పెక్కు యిడుములకు లోనగుచున్నారు. సాధనాతిశయముచే జ్ఞాననేత్రమును సంపాదించినచో జనులకు ఇట్టి బాధలుండవు. 'క్షేత్రక్షేత్రజ్ఞ యో రేవమన్తరం జ్ఞానచక్షుషా' - అను వాక్యము ద్వారా భగవానుడు 'ఓ జనులారా! జ్ఞాననేత్రమును సంపాదించి దృక్, దృశ్యములను విభజించి దృక్ స్వరూపమగు పరమాత్మయందు నిలుకడగలిగి పరమానందమును బొందు'డని ఆదేశించుచున్నారు.

ప్రపంచములో వస్తుతత్త్వమును విచారించినపుడే మనుజునకు శాంతి, సుఖము కలుగుచున్నవి, జనులీ భోగవిలాసములపై ఏల పరుగిడుచున్నారు? ఈ నామరూపాత్మక క్షణిక ప్రపంచమును ఏల వెంటాడుచున్నారు? అవి సత్యమని నమ్మినందున, వానియందు దోషమేమియు లేదని విశ్వసించినందువలన.

కాని మహాత్ముల సాంగత్యముచేతను, శాస్త్ర విచారణచేతను దృశ్యవస్తువులందు ఒక పెద్ద దోషము కలదని మనుజుడు గుర్తెఱుంగుచున్నాడు, అదియే క్షణికత్వము, నశ్వరత్వము, అశాశ్వతత్వము. దృశ్య వస్తువులన్నియు ఏదియో యొక సమయమున కాలగర్భమున విలీనములై పోవుచున్నవి. సూర్య చంద్ర నక్షత్రాదులే ప్రళయకాలమున విలయమైపోవుచుండ ఇక చిన్న రాజ్యముల విషయమై, భోగముల విషయమై, శరీర, ఆరామ, క్షేత్రాదుల విషయమై వేరుగ చెప్పవలెనా?

ప్రాపంచిక పదార్థములందు ఇట్టి దోషమును విచారించి వానిపై విరక్తికలిగి శాశ్వతమగు పరమాత్మ వైపునకు మరలుటయే విజ్ఞతయనిపించుకొనును. "దుఃఖదోషానుదర్శనమ్" అను సాధనను గీతయందు పదే పదే భగవానుడు నొక్కిచెప్పుటకు కారణమిదియే. ఒకానొక వస్తువునందుగల దోషమును కప్పిపుచ్చి, దానిని సుందరముగ కొండంతలుగ భావించుచు దాని వెంట పరుగిడుటయే అజ్ఞానము.

వస్తువునందు గల వాస్తవతత్త్వమును గమనించి, దానియందున్న దోషమును గుర్తెఱిఁగి దానినుండి దృష్టిని మరలించి, శాశ్వతమైన పదార్థముపై ప్రసరించుటయే తత్త్వజ్ఞానము. ఇట్టి తత్త్వజ్ఞానముచే తప్ప మఱి దేనిచేతను జీవునకు బంధరాహిత్యము కలుగనేరదు.

చీకటిలో త్రాడును చూచి సర్పమని భ్రమించి నానా యాతనల నొందుచుండువానియొక్క దుఃఖము దేనిచే శమించును? 'ఇది సర్పము కాదు, త్రాడు మాత్రమే'యని తెలిసికొనుటవలననే. రాత్రి కాలమున స్థాణువును జూచి దొంగయని తలంచి భీతిల్లి జ్వరగ్రస్తుడైన పిల్లవాని తాపము దేనిచే శాంతించగలదు? తాను చూచినది దొంగకాదు కొయ్య మొద్దు -అని తెలిసికొనుటవలననే. పదిమంది ఏరుదాటి ఆవలియొడ్డున కూర్చొని తమలో ఒకడు ఏటిలో మునిగిపోయినాడని ఏడ్చుచు పెడబొబ్బలు పెట్టుచుండువారి సంతాపము దేనిచే శమించును? ఆప్తుడు వచ్చి మీలో ఎవరును చావలేదు, అందరు క్షేమముగా నున్నారని లెక్కించి చూపుటవలననే.

అట్లే 'నేను జీవుడను, నేను దేహమును, నేను పుట్టువాడను, నేను చచ్చువాడను' - అని బాధనొందుచుండువాని క్లేశమును పోగొట్టునది 'ఓయీ! నీవు జీవుడవు కాదు, దేహము కాదు, నీవు చచ్చువాడవు కాదు, పుట్టువాడవు కాదు, సంసారబంధములో తగులుకొనిన వాడవు కాదు, జననమరణరహిత నిత్య శుద్ధ బుద్ధ ముక్త చిదాత్మవు. నీవు పంజరములో బంధింపబడిన పక్షివి కాదు, ప్రకృతి శృంఖలములను త్రెంచివేసి సర్వవ్యాపకమై వెలుగొందు పరమాత్మవు' అని తెలుపు విజ్ఞానమే అయియున్నది. దీనినే తత్త్వజ్ఞానమందురు.

వాసనాక్షయ, మనోనాశ, తత్త్వజ్ఞానములను మోక్షసాధన త్రయమున ఈ తత్త్వజ్ఞానము ప్రముఖ స్థానమును ఆక్రమించి యున్నది. ఏలయనగా తత్త్వజ్ఞానముచే వాసనాక్షయము, వాసనా

క్షయముచే మనోనాశము, మనోనాశముచే మోక్షప్రాప్తి మానవునకు సిద్ధించుచున్నవి. కాబట్టి తత్త్వజ్ఞానమే మూడిటిలో కీలకస్థానమును బడసియున్నది.

బహు జన్మార్జిత వాసనాబలముచే మనస్సు బాహ్య వస్తువులపై, విషయభోగములపై పరుగిడునపుడు, దాని నచ్చోటినుండి మరలింపగల సామర్థ్యము తత్త్వజ్ఞాన మొకదానికే కలదు. వస్తువునందలి గుణదోషములను చక్కగ విమర్శించి చూచునపుడు తెలివిగల మనస్సు దోషము నుండి మరలి గుణమునే ఆశ్రయించును.

ప్రదృశ్యతే వస్తుని యత్ర దోషః
న తత్ర పుంసోఽస్తి పునః ప్రవృత్తిః

వస్తువులందెచట దోషము కలదని వివేచనచే మనుజుడు తెలిసికొనుచున్నాడో తిరిగి దానియందాతడెన్నటికిని ప్రవృత్తుడు కానేరడని కాళిదాస కవీశ్వరుడు నుడివియున్నారు.

అట్లే తత్త్వజ్ఞానము యొక్క సహాయముచే అనగా "బ్రహ్మసత్యం, జగన్మిథ్యా" అను సిద్ధాంతము యొక్క బలముచే ప్రపంచమును వున్నది వున్నట్లుగా చూచినచో, దానియందు మనస్సు తగుల్కొనక ఉండును. అత్తటి వాసనాక్షయము సంభవించును. ఎపుడు వాసనలు సన్నగిల్లునో అపుడు ఇంధనము లేని అగ్నివలె మనస్సు ఉపశమించును. అట్టి అమనస్కస్థితియందు ఆత్మమాత్రము మోక్షప్రాప్తికి అత్యంత ప్రధానమైన హేతువుగ వర్తించుచున్నది. కావున ముముక్షువు లిద్దానిని ప్రయత్నపూర్వకముగ సంపాదించి తమ జన్మహక్కైన స్వారాజ్యమును, ఆత్మసామ్రాజ్యమును బడసి కృతకృత్యులగుదురుగాక!



సద్గురు ఉపదేశామృతమ్

- శ్రీ మహర్షి మలయాళ స్వాములవారు

- భవరోగవ్రణము నశించునప్పుడు అజ్ఞానమనియెడు ఆవరణము స్వయముగానే వదలిపోవును. దానికి ముందుగా నిష్కామ కర్మయోగానుష్ఠానమును విడిచినచో, గృహత్యాగమును గాని జేసినచో, భవరోగముచే బాధపడవలసి యుండును. ఎటులనగా దేహములో వ్రణము లేచినచోట మందులను వాడుటచే దానిపైగల పొక్కు (చర్మము) స్వయముగానే యెండి వదలిపోవును. అట్లు స్వయముగా పొక్కు రాలక ముందుగా పట్టి లాగినచో రక్తము కారును. పుండు మానక వృద్ధియగును. కురుపు ఆరి మానవలసియుండిన, ఔషధపథ్యముల సేవించవలయును. ఇదియే ఆత్మయొక్క ఆవరణము నశించెడు ఉపాయము.
- కారుచీకటిలో నడుచువాని ముందట ఒక మంచి లైటు పట్టుకొని ఒకరు వెళ్లుచుండిన లేక తన చేతిలో ఒక మంచి దీపముండిన చీకటి ఏలాగున తొలగిపోవునో, మార్గము కనిపించునో ఏ విదమైన ప్రమాదము లేకను, మార్గము తప్పక గమ్యస్థానమును చేరగల్గునో ఆలాగున మాయాంధకారమగు ఈ ప్రపంచములో అపాయము లేక గమ్యస్థానము చేరవలసియుండిన ఈశ్వర కరుణయను దీపము పట్టుకొని వెళ్ళేవాడు కాని లేక తన యొక్క స్వప్రకాశ జ్ఞానోదయముగాని కల్గిన మాత్రమే ఋజుమార్గమున ప్రమాదము నొందక మోక్షపదములను చేరగల్గును. దీపము లేనిచో పండితుడైనా నేమి, బ్రాహ్మణుడైనా నేమి, సంన్యాసియైనా నేమి అపాయము నొందక గమ్యస్థానమును చేరగల్గునా? దీపముండిన విద్యలేనివాడైనను, తక్కువ జాతిలో పుట్టినవాడైనను స్త్రీ యైనను నిరపాయముగా గమ్యస్థాణమును చేరినట్లుండును.

గురుగ్రంథ సాహిబ

ఓం సతినామ కరతా పురఖు నిరభవు నిరవైరు ।
అకాల మూరతి అజూనీ సైభం గురుప్రసాది ॥

తా ॥ సత్యనామముగల ఈశ్వరుడు ఏకము. సృష్టికర్త నిర్భయుడు. నిర్వైరుడు. అతనికి శత్రువులెవరూ లేరు. అతడు కాలాతీతుడు. కాబట్టి నిత్యుడు. అతడయోనిజుడు (జన్మరహితుడు) స్వయంభూ అట్టి అతడు సద్గురు కృప చేతనే లభిస్తాడు.

ఆది సచు జుగాది సచు । హై భీ సచు నానక హోసీ భీ సచు, సోచై సోచి నహోవఈ జే సోచీ లఖవాం । చుపై చుపన హోవఈ జే లాయి రహాలివతార్ । కివ సచి ఆరా హోఈఏ కివ కూడై తుటై పాలిహుకమి రజా ఈ చలనా నానక లిఖి ఆ నాలి ॥

తా ॥ ఆ ప్రభువే ఏకమాత్ర సత్యస్వరూపుడు. ఎప్పుడేమీ (సృష్టిలేదో అప్పుడు అతని సత్తా ఉండినది. నాల్గు యుగాలకు ముందున్న ఆ సత్యస్వరూప పరమాత్మ వుండియుండెను. నేడును ఉన్నాడు. భవిష్యత్తులో కూడ అతడుండును. లక్షమార్లు భౌతిక శౌచం చేయునుగాక, శౌచం ద్వారా ఎవడూ పవిత్రుడు కాలేడు. మనో నిర్మలత చేతనే జ్ఞానం లభిస్తుంది. వాక్కును మాట్లాడనీయనంత మాత్రం చేతనే మనస్సు యొక్క సంకల్ప వికల్పాలు శాన్తించవు. కేవలం ఏమీ తినకుండా వస్తులున్నంత మాత్రం చేతనే తృష్ణ అనే ఆకలి నశించదు. సృష్టిలోని వైకుంఠం, ఇన్ద్రలోకంలోని అన్ని వైభవాలు లభించినా తృష్ణ శమించదు. మానవుని వద్ద అసంఖ్యాక బౌద్ధిక తర్కాలు వున్నా పరమాత్మ మార్గంలో ఒకడైనా సహయోగి లేనిచో అట్టి సంసారి ఏ విధంగా సత్యపథంలో నడువగలడు? ఆ పరిస్థితిలో మాయ యొక్క ఆవరణ ఎట్లు తొలగిపోగలదు? కాబట్టి గురునానక్ అంటాడు – "జీవుడు పరమాత్మ యొక్క ఆజ్ఞలో ఉండాలి. తన ప్రారబ్ధ కర్మననుసరించి అనుభవించాలి. కాబట్టి సుఖదుఃఖాలకు అతీతుడుగా ఉండడానికి ప్రయత్నిస్తూండాలి. అట్లు చేయుట వలన తృష్ణ అనే ఆవరణ తొలగడానికి వీలుంది." అని.

సద్గురు ఉపదేశామృతమ్

- శ్రీ మహర్షి మలయాళ స్వాములవారు

- భవరోగవ్రణము నశించునప్పుడు అజ్ఞానమనియెడు ఆవరణము స్వయముగానే వదలిపోవును. దానికి ముందుగా నిష్కామ కర్మయోగానుష్ఠానమును విడిచినచో, గృహత్యాగమును గాని జేసినచో, భవరోగముచే బాధపడవలసి యుండును. ఎటులనగా దేహములో వ్రణము లేచినచోట మందులను వాడుటచే దానిపైగల పొక్కు (చర్మము) స్వయముగానే యెండి వదలిపోవును. అట్లు స్వయముగా పొక్కు రాలక ముందుగా పట్టి లాగినచో రక్తము కారును. పుండు మానక వృద్ధియగును. కురుపు ఆరి మానవలసియుండిన, ఔషధపథ్యముల సేవించవలయును. ఇదియే ఆత్మయొక్క ఆవరణము నశించెడు ఉపాయము.
- కారుచీకటిలో నడుచువాని ముందట ఒక మంచి లైటు పట్టుకొని ఒకరు వెళ్లుచుండిన లేక తన చేతిలో ఒక మంచి దీపముండిన చీకటి ఏలాగున తొలగిపోవునో, మార్గము కనిపించునో ఏ విదమైన ప్రమాదము లేకను, మార్గము తప్పక గమ్యస్థానమును చేరగల్గునో ఆలాగున మాయాంధకారమగు ఈ ప్రపంచములో అపాయము లేక గమ్యస్థానము చేరవలసియుండిన ఈశ్వర కరుణయను దీపము పట్టుకొని వెళ్ళేవాడు కాని లేక తన యొక్క స్వప్రకాశ జ్ఞానోదయముగాని కల్గిన మాత్రమే ఋజుమార్గమున ప్రమాదము నొందక మోక్షపదములను చేరగల్గును. దీపము లేనిచో పండితుడైనా నేమి, బ్రాహ్మణుడైనా నేమి, సంన్యాసియైనా నేమి అపాయము నొందక గమ్యస్థానమును చేరగల్గునా? దీపముండిన విద్యలేనివాడైనను, తక్కువ జాతిలో పుట్టినవాడైనను స్త్రీ యైనను నిరపాయముగా గమ్యస్థాణమును చేరినట్లుండును.

గురుగ్రంథ సాహిబ

ఓం సతినామ కరతా పురఖు నిరభవు నిరవైరు ।
అకాల మూరతి అజునీ సైభం గురుప్రసాది ॥

తా ॥ సత్యనామములు ఈశ్వరుడు ఏకము. సృష్టికర్త నిర్భయుడు, నిర్వైరుడు. అతనికి శత్రువులెవరూ లేరు. అతడు కాలాతీతుడు. కాబట్టి నిత్యుడు. అతడయోనిజుడు (జన్మరహితుడు) స్వయంభూ అట్టి అతను సద్గురు కృప చేతనే లభిస్తాడు.

ఆది సచు జుగాది సచు । హై భీ సచు నానక హొూస భీ సచు, సోచై సోచి సహొూవ ఈజే సోచీ లఖఖాం । చుపై చుపన హొూవరః జే లాయి రహొూవివతార్ । కివ సచి ఆరా హొూఈఏ కివ కూడై తుటై పాలిహుకమి రజా ఈ చలనా నానక లిఖి ఆ నాలి ॥

తా ॥ ఆ ప్రభువే ఏకమాత్ర సత్యస్వరూపుడు. ఎప్పుడేమీ (సృష్టి)లేదో అప్పుడు అతని సత్తా ఉండినది. నాల్గు యుగాలకు ముందున్న ఆ సత్యస్వరూప పరమాత్మ వుండియుండెను. నేడును ఉన్నాడు. భవిష్యత్తులో కూడ అతడుండును. లక్షమార్లు భౌతిక శౌచం చేయునుగాక, శౌచం ద్వారా ఎవడూ పవిత్రుడు కాలేడు. మనో నిర్మలత చేతనే జ్ఞానం లభిస్తుంది. వాక్కును మాట్లాడనీయనంత మాత్రం చేతనే మనస్సు యొక్క సంకల్ప వికల్పాలు శాన్తించవు. కేవలం ఏమీ తినకుండా పస్తులున్నంత మాత్రం చేతనే తృష్ణ అనే ఆకలి నశించదు. సృష్టిలోని వైకుంఠం, ఇన్ద్రలోకంలోని అన్ని వైభవాలు లభించినా తృష్ణ శమించదు. మానవుని వద్ద అసంఖ్యాక బౌద్ధిక తర్కాలు వున్నా పరమాత్మ మార్గంలో ఒకడైనా సహయోగి లేనిచో అట్టి సంసారి ఏ విధంగా సత్యపథంలో నడువగలడు? ఆ పరిస్థితిలో మాయ యొక్క ఆవరణ ఎట్లు తొలగిపోగలదు? కాబట్టి గురునానక్ అంటాడు – "జీవుడు పరమాత్మ యొక్క ఆజ్ఞలో ఉండాలి. తన ప్రారబ్ధ కర్మననుసరించి అనుభవించాలి. కాబట్టి సుఖదుఃఖాలకు అతీతుడుగా ఉ ండడానికి ప్రయత్నిస్తూండాలి. అట్లు చేయుట వలన తృష్ణ అనే ఆవరణ తొలగడానికి వీలుంది." అని.

శ్రీరామకృష్ణ బోధామృతము

\- శ్రీరామకృష్ణ పరమహంస

1. రమణీయమగు ఒక పండ్లతోటలోనికి ఇద్దరు వ్యక్తులు ప్రవేశించిరి. అందు ఒకడు ఆ తోటలోని చెట్లను, కొమ్మలను, పండ్లను లెక్కవేయుచు కాలము గడుప సాగెను. రెండవవాడు ఆ తోట యజమానిని ఆశ్రయించి ఒక మధుర ఫలమును గైకొని ఆరగించి అనుభవించెను. అట్లే కొందరు ఈ సృష్టి యొక్క బాహ్య వివరములను గూర్చి అన్వేషించుచు కాలమును వృధాచేయు చుందురు. మరి కొందరు విజ్ఞులు సృష్టికర్తయగు పరమేశ్వరుని ఆశ్రయించి శాశ్వత ఆనందమును అనుభవించుచుందురు.

2. సేవకుడు తన యజమానియొక్క గృహమును స్వంత గృహముగ భావించి దానిని పరిశుభ్రముగా ఉంచును. యజమాని యొక్క పిల్లవానిని తన వానినిగా భావించి వాని ఆలనపాలన గావించుచుండును. అదేవిధముగ జ్ఞాని విశ్వమంతటిని ఆత్మమయముగ, సర్వప్రాణులను ఆత్మస్వరూపులుగా భావించి గౌరవించు చుండును. సర్వజీవరాసుల యెడల ప్రేమ, దయ, కరుణ కలిగి వ్యవహరించుచుండును.

దీపావళి శుభాకాంక్షలు

వేదాన్తభేరి పాఠకులకు, చందాదారులకు పోషకులకు, రచయితలకు దీపావళి సందర్భంగా శుభాకాంక్షలు

"తమసో మా జ్యోతిర్గమయ"

వేదాన్తసారము

మూలము :
శ్రీ సదానన్ద యోగీన్ద్రులు

అనువాదము :
శ్రీ స్వస్వరూపానందగిరి స్వాములవారు
(శ్రీ వసిష్ఠాశ్రమము)

(గత సంచిక తరువాయి)

స్థూలప్రపంచ నిరూపణము -

మూలము – అత్రాపి చతుర్విధ సకల స్థూలశరీరం ఏకమనేక బుద్ధి విషయతయావనవత్, జలాశయవద్వా సమష్టిః వృక్షవత్ జలవద్వా వ్యష్టిరపి భవతి। ఏతత్ సమష్ట్యుపహితం చైతన్యం వైశ్వానరో విరాడిత్యుచ్యతే సర్వనరాభిమానిత్వాత్ వివిధం రాజమానత్వాచ్చ । అస్యైషా సమష్టిః స్థూలశరీరం అన్నవికారత్వాత్ అన్నమయకోశః స్థూల భోగాయతనత్వాచ్చ స్థూలశరీరం జాగ్రదితి చ వ్యపదిశ్యతే। ఏతత్ వ్యష్ట్యుప హితం చైతన్యం విశ్వ ఇత్యుచ్యతే। సూక్ష్మశరీరాభిమాన మపరిత్యజ్య స్థూలశరీరాదిప్రవిష్టత్వాత్ । అస్యాప్యేషా వ్యష్టిః స్థూలశరీరం అన్నవికారత్వాదేవహేతోః అన్నమయకోశో జాగ్రదితి చోచ్యతే । తదానీమేతౌ వైశ్వానరౌ దిగ్వాతార్కవరుణాశ్వభిః క్రమాన్నియంత్రితేన శ్రోత్రాదీంద్రియ పంచకేన క్రమాత్ శబ్దస్పర్శరూప గంధాన్ అగ్నీంద్రోపేంద్ర యమ ప్రజాపతిభిః నియంత్రితేన వాగాదీంద్రియపంచకేన క్రమాత్ వచనాదానగమననిసర్గ ఆనందాన్, చంద్రచతుర్ముఖ శంకరాచ్యుతైః క్రమాన్నియంత్రితేన మనోబుద్ధ్యహంకార చిత్తాఖ్యాని అంతరింద్రియ చతుష్కేణ క్రమాత్ సంకల్పనిశ్చయహంకార చైత్తాంశ్చ సర్వానేతాన్ స్థూలవిషయాన్ అనుభవతః 'జాగరితస్థానో బహిః ప్రజ్ఞః' ఇత్యాది శ్రుతేః ।

అత్రాప్యనయోః స్థూలవ్యష్టి సమష్ట్యోః తదుపహిత విశ్వవైశ్వానరయోశ్చ వనవృక్షవత్ తదవచ్ఛిన్న ఆకాశవచ్చ జలాశయ జలవత్ తద్గత ప్రతిబింబాకాశవచ్చ పూర్వవదభేదః। ఏవం పంచీకృత పంచభూతేభ్యః స్థూలప్రపంచోత్పత్తిః ॥

అనువాదము - ఇచట కూడా చతుర్విధ సకల స్థూల శరీరములను ఏకానేకబుద్ధివిషయముగ వన జలాశయములకు వలె సమిష్టియు, వృక్ష జలములకు వలె వ్యష్టియును నగుచున్నది. ఈ సమష్టి స్థూలశరీరోపహిత చైతన్యము వైశ్వానరుడనియు, నానావిధ రూపములతో ప్రకాశించుట వలన విరాట్టనియు చెప్పబడుచున్నాడు. ఈ విరాట్పురుషునకు ఈ సమష్టి స్థూలశరీరము గను, అన్నమయ వికారమగుటవలన, ఆత్మాచ్ఛాదక మగుటవలన అన్నమయకోశమని, స్థూలసుఖదుఃఖాది భోగములకు ఆశ్రయ మగుటవలననే ఈ స్థూల శరీరము జాగ్రదవస్థయనియు పేర్కొనబడుచున్నది.

ఈ వ్యష్ట్యుపహితచైతన్యము సూక్ష్మశరీరాభిమానమును విడిచిపెట్టక స్థూలశరీరాదులను ప్రవేశించుట వలన విశ్వుడనబడును. ఇతనికి కూడ ఈ వ్యష్టి ఉపాధి స్థూలశరీరమనియు, అన్నవికారమును ఆత్మాచ్ఛాదకమును యగుటచే అన్నమయ కోశము జాగ్రదవస్థయని చెప్పబడును. ఇచ్చుట ఈ విశ్వవైశ్వానరులు దిక్కు, వాయు, సూర్య, వరుణ, అశ్వినీ దేవతలచే క్రమముగ నియమింపబడినవారై శ్రోత్రేన్ద్రియ పంచకముతో క్రమముగ శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములను, అగ్ని, ఇంద్ర, ఉపేన్ద్ర, యమ, ప్రజాపతులచే క్రమముగా నియంత్రింపబడినవారై వాగాదీంద్రియ పంచకముతో క్రమముగా వచన, ఆదాన, గమన, విసర్గ, ఆనందములను చంద్ర, చతుర్ముఖ, శంకర, అచ్యుతులచే క్రమముగా నియమింపబడినవారై

మనోబుద్ధ్యహంకార చిత్తములనెడు అంతరింద్రియ చతుష్టయముతో క్రమముగా సంకల్ప, నిశ్చయ, అహంకార, చింతనలనెడు స్థూల విషయములన్నిటిని అనుభవించుచున్నారు. 'జాగరితస్థానో బహిః ప్రజ్ఞః" అను శ్రుతి దీనికి ప్రమాణమై యున్నది. ఇచ్చట కూడా ఈ స్థూల వ్యష్టి సమష్టి ఉపాధులతో కూడిన విశ్వవైశ్వానరులకు వనావచ్ఛిన్న వృక్షావచ్ఛిన్న ఆకాశమునకు జలాశయ-జలగత ప్రతిబింబ ఆకాశమునకువలె అభేదమే. ఇట్లు పంచీకృత పంచభూతములనుండి స్థూలప్రపంచోత్పత్తి నిరూపించబడినది.

మహాప్రపంచ నిరూపణము

మూలము – ఏతేషాం స్థూల సూక్ష్మ ప్రపంచానామపి సమష్టి రేకో మహాన్ప్రపంచో భవతి। యథావా అవాంతరవనానాం సమష్టిరేకం మహద్వనం భవతి । యథావా అవాంతర జలాశయానాం సమష్టి రేకోమహాన్ జలాశయః । ఏతదుపహితం వైశ్వనరాదీశ్వర పర్యన్తం చైతన్యమపి అవాన్తరవనావచ్ఛిన్నాకాశవత్ అవాంతర జలాశయ గత ప్రతిబింబాకాశవచ్చ ఏకమేవ । ఆభ్యాం మహాప్రపంచ తదుపహిత చైతన్యాభ్యాం తప్తాయఃపిండవత్ అవివక్తం సత్ అనుపహితం చైతన్యం "సర్వం ఖల్విదం బ్రహ్మ" ఇతి వాక్యస్య వాచ్యం భవతి । వివిక్తం సత్ లక్ష్యమపి భవతి । ఏవం వస్తున్యవస్త్వారోపోఽధ్యారోపః సామాన్యేన ప్రదర్శితః ॥

అనువాదం – పూర్వము నిరూపించబడిన స్థూల సూక్ష్మకారణ ప్రపంచము కలసి సమష్టిగా ఒక మహాప్రపంచమగుచున్నది. ఎట్లన అవాంతర వనములన్నియు కలసి సమష్టిగా ఒక మహద్వనముగా, అవాంతర జలాశయములన్నియు కలసి సమష్టిగా ఒక గొప్ప జలాశయముగా వ్యవహరింపబడునట్లు ఈ సమష్టి ఉపాధితో కూడిన

వైశ్వానరుని మొదలుకొని ఈశ్వర పర్యంతముగల చైతన్యము కూడా అవాంతరవనావచ్ఛిన్న ఆకాశమునకు వలె, అవాంతర జలాశయ గత ప్రతిబింబాకాశము వలె ఒకటియే యగుచున్నది. మహాప్రపంచముతో అట్లే తదుపహిత చైతన్యముతో తపింప చేయబడిన లోహపిండమువలె అభిన్నమైనటువంటిదై, ఉపాధి రహిత శుద్ధ చైతన్యము "సర్వం ఖల్విదం బ్రహ్మ" అను మహావాక్యమునకు వాచ్యార్థమగును. వేరు చేయబడినదై లక్ష్యార్థమున్ను నగుచున్నది. ఇట్లు వస్తువునందు అవస్తువుయొక్క ఆరోపరూపమైన అధ్యారోపము సంగ్రహముగా నిరూపింపబడినది. (సశేషం)

చిన్మయ బోధ

పరమస్థానాన్ని అందుకోడానికి వ్యక్తి తన కర్మలను, ఆలోచనలను, వాటికి మూలమైన వాసనలను అధిగమించాలి. కర్మలను సాగిస్తూండాలి. ఆలోచనా ప్రవాహాన్ని అరికట్టుతూ వాసనలు ఏర్పడని విధంగా ఆ కర్మలను చేయాలి. శరీరమనోబుద్ధుల ద్వారా దానిని సాధించవచ్చు. శారీరక స్థాయిలలో ఒక ఉన్నత లక్ష్యానికి అంకితమై కర్మలు చేయడం లాంటి నిస్వార్థసేవను అభ్యసించాలి.

మానసిక స్థాయిలో భగవంతునకై భగవంతుని స్వరూపాలయిన ప్రాణులందరికీ ప్రేమను ధారబోయడం ద్వారా భక్తిని పెంపొందుకోవచ్చు. బుద్ధిస్థాయిలో పరమ సత్యానికి మిథ్యాప్రపంచానికి మధ్య భేదాన్ని విచక్షణతో తెలిసికొని సర్వ ప్రపంచాన్ని వ్యాపించి యుండే పరమ సత్యంపైననే ఆలోచన నిలిపి వుంచడమెలానో అభ్యసించవచ్చు. ఇలా మూడు స్థాయిలలో అభ్యసించిన శిక్షణ వలన ఆలోచనల స్వభావం మెరుగయి ఉన్నత తత్త్వం వైపు తిరుగుతాయి. ఇలా శిక్షితమైన మనస్సు భగవంతుని నామాన్ని నిరంతరం జపించడం ద్వారా ఆలోచనా స్వభావాన్ని గురించి గాఢంగా ధ్యానం చేయడం ద్వారా ఇంకా పరిపక్వమౌతుంది.

ఓం శ్రీగురుభ్యోనమః

విశ్వరూపసందర్శనయోగము - 24

- శ్రీ సర్వాత్మానందగిరి స్వాములవారు

తనకు తిరిగి దర్శింపజేసిన శ్రీకృష్ణుడి సహజరూపాన్ని చూసి అర్జునుడు సంతోషించి పలికాడు.

అర్జున ఉవాచ -

శ్లో ॥ దృష్ట్వేదం మానుషంరూపం తవ సౌమ్యం జనార్దన ।
ఇదానీ మస్మి సంవృత్తః స చేతాః ప్రకృతిం గతః ॥ 51

ఓ జనార్దనా! నీ యొక్క ఈ ప్రసన్నమైన మానవరూపాన్ని చూసి, ఇప్పుడు నేను మామూలు స్థితి గల వాడినైనాను. నా మనస్సు, ఆలోచనలు స్వాధీనంలోకి వచ్చినవాడినైనాను.

ఇంతకు ముందు అన్నివైపులకూ వ్యాపించి భయంకరంగా కనిపించిన రూపం అదృశ్యమై, నీలమేఘశ్యామల వర్ణము, చతుర్భుజము, వాటిలో ధరించబడిన శంఖచక్రాది ఆయుధాలు, చల్లని చూపులు, మల్లెమొగ్గల వంటి పళ్లవరసగల చిరుమందహాస వదనము గల శ్రీకృష్ణుడిని అర్జునుడు చూచాడు. ఇంతసేపు భయంతో వణికిపోతూన్న అర్జునుడు ఒక్క క్షణంలో స్వస్థచిత్తుడై "నేను మామూలుగా ఐనాను, సంతోషంగా వుంది" అని పలికాడు. ఒక భీకరదృశ్యాన్ని చూసినవాడు, దారుణమైన సంఘటనను చూసినవాడు, నష్టమైన అపార సంపదను తిరిగి పొందినవాడు, తప్పిపోయిన చిన్ని కొడుకును తిరిగి పొందిన తల్లిదండ్రులు, ఇటువంటి వారు తమ పరిస్థితినుండి, అంటే భయంగానీ, విషాదంగానీ ఐన దాని నుండి ఒక్క క్షణంలో మామూలు స్థితికి రావటం సంభవించదు. దుఃఖంతోనూ లేక మహదానందంతోనూ "ఉక్కిరిబిక్కిరై" నోట మాటలు రావు గదా! ఐతే పరమాత్మ అనుగ్రహమనేదానికి ఇటువంటి మాహాత్మ్యము వుంటుందని గ్రహించాలి. అందుచేత విశ్వరూపాన్ని ఉపసంహరించిన మరుక్షణమే అర్జునుడు తన మామూలు స్థితికి వచ్చి సంతోషించాడు.

అడిగిన వెంటనే తన కోరికను పరమాత్మ తీర్చినందుకు తను మహాభాగ్యవంతుడిని అనుకుంటూ ఆనందపడుతున్నాడు.

ఐతే అర్జునుడు దర్శించిన విశ్వరూపాన్ని దర్శించగలగడమన్నది ఎంత దుర్లభమో తెలుపుతున్నాడు పరమాత్మ

శ్లో ॥ సుదుర్దర్శ మిదంరూపం దృష్టవానసి యన్మమ ।
దేవాఽప్యస్యరూపస్య నిత్యం దర్శనకాంక్షిణః ॥

అత్యంత దుర్లభమైన ఏ నా విశ్వరూపాన్ని నీవు దర్శించావో ఆ ఈ యొక్క రూపాన్ని దేవతలు గూడా దర్శించాలని ఎల్లప్పుడూ కోరుతూ వుంటారు.

దేవతలు యజ్ఞయాగాది సత్కర్మలను విస్తారంగా ఆచరించి పుణ్యాన్ని గడించిన ఉత్తమ జీవులు, వారి నివాసము స్వర్గలోకము. వారు అనేక పదవులను పొంది స్వర్గసుఖాలను అనుభవిస్తున్నారు. ఐతే వారికి గూడా ఈ విధమైన విశ్వరూపదర్శనము కలగటము చాలా కష్టము. వారందరూ కలసి ఏకాగ్రమనసుతో పరమాత్మను చాలాకాలము ధ్యానము చేసినా గూడా అశరీర వాణిగా శబ్దంగానో లేదా జ్యోతిరూపంలోనే ఆయన వారిని అనుగ్రహిస్తుంటాడని శ్రీమద్భాగవతాది పురాణాల ద్వారా తెలుస్తుంది. ఆ దర్శనము కూడా ఒక్కక్షణము మాత్రమే. కొన్ని తడవలు ఆ దేవతలందరు బ్రహ్మదేవుడి వద్దకు వెళ్ళి తమ కష్టాలను పరిష్కరించమని వేడుకున్నప్పుడు, అవసరమనుకుంటే ఆయన వారందరినీ వెంటబెట్టుకుని శ్రీమన్నారాయణుడి ధామానికి వెళతాడు. బ్రహ్మదేవుడి ప్రార్థనతో ప్రసన్నుడై కొద్దిసేపు శేషశయనుడై దర్శనమిచ్చినప్పుడు మాత్రమే ఆయనను దర్శించే భాగ్యము దేవతలకు లభిస్తుంది. ఐతే దేవతలు ఆయన యొక్క విశ్వరూపాన్ని కూడా దర్శించాలని నిరంతరము కోరకుంటుంటారు. ఐనా కూడా ఆ దేవతల కోరిక ఎన్నడూ ఫలించలేదు. అర్జునుడి పుణ్యమా అని వారు గూడా ఇప్పుడు ఆ దివ్యరూపాన్ని కొంతసేపు దర్శించే భాగ్యాన్ని పొందగలిగారు. తమ కోసమే వెలిగించి పెట్టుకున్న దీపము తన చుట్టూ గల వారికి కూడా

ప్రకాశాన్ని ఇస్తుంది గదా!

అర్జునుడి తరవాత గూడా ఎవరికైనా ఆ విశ్వరూపాన్ని దర్శించడానికి అవకాశమేదైనా వుంటుందా అనే ప్రశ్నను గురించి పరమాత్మ తెలుపుతున్నారు.

శ్లో ॥ నాహం వేదైర్నతపసా న దానేన న చేజ్యయా ।
శక్య ఏవం విధోద్రష్టుం దృష్టవానసి యన్మమ ॥ 53

ఏ విధంగా నన్ను చూసినవాడివైనావో అటువంటి నేను వేదాల చేత గానీ, తపస్సుచేత గానీ, దానంచేత గానీ, యజ్ఞంచేత గానీ దర్శించబడటానికి సాధ్యము కాదు.

ఈ అధ్యాయములోని 48వ శ్లోకంలో చెప్పిన విషయాన్నే అర్జునుడికి తిరిగి ఇప్పుడు శ్రీకృష్ణుడు తెలుపుతున్నాడు. పరమాత్మ ఒక మాటు చెప్పిన విషయాన్నే యథాతథంగా వెంటనే మళ్ళీ ఎందుకు చెబుతున్నాడు?

శ్రీకృష్ణుడు తన పసితనంలో నందగోకులంలో తల్లి యశోదకు తన నోటిలో విశ్వరూపాన్ని చూపాడు. ఐతే ఆ విశ్వరూపము అర్జునుడికి చూపిన భయంకరమైన కాలరూపము కాదు, అది కూడా ఆమెకు తనపై గల ప్రేమ వలననే. అప్పుడు ఆమె అత్యంత సంభ్రమాశ్చర్యాలలో మునిగిపోయి, తన కొడుకు సామాన్యుడు కాదు. ఆయన సృష్టికర్త ఐనవాడు, జగదాధారుడు ఐన పరబ్రహ్మమనే సత్యంలో లీనమై ఆనందిస్తూ శరీర స్మృతిని కోల్పోయింది. కొంతసేపటికి పరమాత్మ ఆమె బుద్ధిని తిరిగి తనమాయ చేత కప్పేశాడు. వెంటనే ఆమె ఈ లోకంలోకి వచ్చి తను చూసినదంతా మరిచిపోయి ఆయనను తన కొడుకే అనుకుంటూ గారాబంతో చూసుకుంది.

అదేవిధంగా, అప్పుడు విశ్వరూప దర్శన సమయంలో తెలిపింది. అర్జునుడి బుద్ధిలో వుందో లేదోనని ఇప్పుడు అతడు మామూలు స్థితిలో వున్నప్పుడు పరమాత్మ బోధిస్తున్నాడు. (సశేషం)

భార్య మైత్రేయికి యాజ్ఞవల్క్యుని బోధ

యాజ్ఞవల్క్యునికి మైత్రేయీ, కాత్యాయనీ అని ఇద్దరు భార్యలుండిరి. వారిలో మైత్రేయి బ్రహ్మవాదిని, కాత్యాయనిమాత్రం అందరి స్త్రీల వలె లోకజ్ఞానం గలది. ఇట్లుండగా యాజ్ఞవల్క్యునికి సన్న్యాసం తీసుకోవాలని-తురీయ ఆశ్రమమైన సన్న్యాసాశ్రమాన్ని గ్రహించాలని కోరిక గలిగినది.

అప్పుడు యాజ్ఞవల్క్యుడు పెద్ద భార్య అయిన మైత్రేయిని పిలిచి ఆమెతో ఇలా అన్నాడు – "ఓ మైత్రేయీ! నేనిప్పుడున్న గృహస్థాశ్రమాన్ని వదలిపెట్టితురీయమగు సన్న్యాసాశ్రమాన్ని స్వీకరించాలనుకొంటున్నాను. కాబట్టి నీవు నాకు సన్న్యాసం తీసుకోవడానికి అనుమతిని ఇవ్వమని, అట్లే నీవు సరేనంటే ఆస్తిని కాత్యాయని వాటాను కాత్యాయనికి, నీ వాటాను నీకు పంపకం చేస్తాను" అని.

దానికి మైత్రేయి ఇలా అన్నది – "భగవన్! ఒకవేళ సమస్త సంపదల గల పృథివీ మండలమంతా నాదైతే, ఆ సంపదలతో యాజ్ఞదానాది పుణ్యకర్మలు చేస్తే దానితో నాకు మోక్షం కలుగుతుందా?" అని. దానికి జవాబుగా యాజ్ఞవల్క్యుడు - కలుగదు. వానితో మోక్షం రాదు. కానీ భోగసామగ్రులు గల మానవులెట్లు సుఖంగా జీవిస్తారో అలా నీ జీవితం సుఖమయ మవగలదు. ధనంతో మాత్రం మోక్షం లభిస్తాదనే ఆశలేదు.

మైత్రేయి – "మీరిచ్చే సంపదతో మోక్షం రానప్పుడు దానితో నాకేమి పని? దానిని నేనేమి చేసుకోగలను? కాబట్టి మీకు తెలిసిన అమృతత్వానికి సంబంధించిన సాధనను నాకు బోధించండి" అని తెలిపింది.

యాజ్ఞవల్క్యుడు మైత్రేయికి చెప్తున్నాడు - మైత్రేయీ! "ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి" - ఆత్మయే అన్నిటికన్నా ప్రియాతి ప్రియము. భార్య భర్తను ప్రేమిస్తుందంటే తన ప్రేమకోసమే - తన సంతోషం కోసరమే భర్తను ప్రేమిస్తుంది. భర్తకోసం కాదు. అట్లే భర్త భార్యను ప్రేమిస్తున్నాడంటే తన ఆనందంకోసమే ప్రేమిస్తున్నాడు. భార్యకోసరం కాదు. పుత్రులను, పుత్రికలను అనగా సంతానాన్ని ప్రేమిస్తున్నామంటే "ఆత్మనస్తు కామాయ పుత్రాః ప్రియో భవన్తి" - తన (ఆత్మ) సంతోషం - ఆనందం కోసరమే సంతానాన్ని ప్రేమిస్తున్నాము, వారి కోసరం కాదు. సంపదను ప్రేమిస్తున్నామంటే తన (ఆత్మ) సంతోషం - ప్రీతి కోసరమే సంపదను ప్రేమిస్తున్నాము. సంపద ప్రీతి కోసరం కాదు. "న వా అరే బ్రహ్మణః కామాయ బ్రహ్మ ప్రియోభవతి' - బ్రహ్మయొక్క ప్రీతికోసరం బ్రహ్మప్రియుడు కావడం లేదు. తన ఆత్మ ప్రీతికోసరం ప్రియుడవుతున్నాడు. లోకాల ప్రీతికోసరం లోకాలు ప్రియములు కావడం లేదు. తన ఆత్మ ప్రీతి కోసరం లోకాలు ప్రేమింపబడుతున్నాయి. "దేవానాం కామాయ దేవాః ప్రియా న భవన్తి, ఆత్మనస్తు కామాయ దేవాః ప్రియా భవన్తి" - దేవతల ప్రీతికోసరం దేవతలను ప్రేమించడం లేదు. (ప్రియులు కావడం లేదు.) ఆత్మ ప్రీతి కోసరం దేవతలు ప్రేమింప బడుతున్నారు. ప్రాణుల ప్రీతికోసరం ప్రాణులు ప్రేమింపబడుట లేదు. నీ ఆత్మ ప్రీతికోసరం ప్రాణులు ప్రేమింపబడుతున్నారు. (న వా అరే భూతానాం కామాయ భూతాని ప్రియాణి భవన్తి, ఆత్మనస్తు కామాయ భూతాని ప్రియాణి భవన్తి" "ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి" - ఆత్మప్రీతికోసరమే సమస్తం ప్రేమింపబడుతుంది - ప్రియమవుతోంది.

కాబట్టి మైత్రేయీ! "ఆత్మ వా అరే ద్రష్టవ్యః, శ్రోతవ్యః, మన్తవ్యో, నిదిధ్యాసితవ్యో" - మైత్రేయీ! అన్నింటి ప్రయోజనం కోసరం అన్నీ ప్రియం కావు. ఆత్మ (తన) ప్రయోజనం (ప్రీతి) కోసరమే అన్నీ ప్రియమవుతాయి. అందువలన ఆత్మనే (ఆత్మను గురించే) శ్రవణం చేయాలి (వినాలి). ఆత్మనే తెలుసుకోవాలి, ఆత్మనే నిదిధ్యాస చేయాలి. ఈ శ్రవణమనన, నిదిధ్యాసనలతో జ్ఞానం కలుగుతుంది. "జ్ఞానాదేవతు కైవల్యమ్" ఈ జ్ఞానం వలననే కైవల్యము -మోక్షము లభిస్తుంది. (బృహదారణ్యకోపనిషత్తు నుండి)

వివేకవాణి

1. ప్రతిమానవుడు ఇదివఱకే అనంతాత్మ స్వరూపుడై యున్నాడు. కాని అనేక ప్రాపంచిక పరిస్థితులు అతనిని కప్పివేయు చున్నవి. ఎపుడవన్నియు తొలగించేవేయ బడునో, అపుడతడు శీఘ్రముగ ఆత్మాసాక్షాత్కారాన్ని పొంది తన సహజ స్వరూపమును వ్యక్తము చేయును.

2. మాయ అను తెర ఎపుడు పూర్తిగా తొలగిపోవునో, అపుడది ఏకాలమందును లేనేలేదని మనకు తెలియగలదు. మఱియు మనము సర్వదా ఆత్మ స్వరూపులమే అయి యున్నామనియు, మరొక రూపము కానే కాదనియు అనుభూతి కాగలదు. అప్పుడు ఆ మాయా రూపమగు తెర కూడ విస్మరింపబడును.

3. మోక్షమును మనుజుడు ఇపుడు ఇచటనే బడయవచ్చును. దాని కొఱకై మఱియొక జన్మ వఱకు వేచియుండనక్కరలేదు. మోక్షమనగా ఆత్మసాక్షాత్కారమే. ఒక్కసారి ఒక్క క్షణము ఆత్మానుభూతి కలుగుట తోడనే మరల ఎప్పుడూ ఉపాధి భావంతో మోసగింప బడనేరదు.

బౌద్ధకథలు

ప్రొఫెసర్ కె.ప్రతాప్, తిరుపతి.

హృదయసూత్ర మహిమ-1

షిమోనొసెకి జపాన్‌లో ఒక నగరం. హైకీతెగకు, వారి ప్రత్యర్థులకు మధ్య భయంకర సముద్ర పోరాటం జరిగిన ప్రదేశమది. ఆ యుద్ధంలో హైకీతెగ మొత్తం వీరమరణం పాలయింది. తెగ అలా అంతరించిపోయినా వారి కీర్తి మాత్రం జానపద వీరగాథల రూపంలో ప్రజల్లో నిలిచిపోయింది. షిమోనొసెకి నగర సమీపంలోని ఒక దేవాలయంలో వుండే ఒక గ్రుడ్డిబాలుడు ఆ వీరగాథలను 'బివా' అనే తంత్రీవాద్యసాయంతో వీనులవిందుగా పాడేవాడు. అద్భుతమైన కంఠస్వరమాధుర్యం కలిగిన ఆ పిల్లవాడి పేరు హొయిచి. ప్రజలు అతణ్ణి తమ వద్దకు పిలిపించుకొని తనివితీరా వీరగాథల గానం వినేవారు.

ఒకనాటి రాత్రి హొయిచి వద్దకు ఎవరో నడిచివస్తున్న చప్పుడు వినిపించింది. అది ఒక సైనికుని నడక అని హొయిచి గుర్తించాడు. అతని వూహ నిజమే. ఆ వచ్చిన వ్యక్తి తాను సమురాయవీరుడని, తమ నాయకుడు దండుతో ఇటు వెళుతూ, మీ గానం గురించి విని, దానిని వినాలన్న కుతూహలంతో మిమ్మల్ని తోడ్కొని రమ్మన్నాడని చెప్పాడు. హొయిచి అతని వెంట వెళ్ళాడు. శిబిరం రాజమందిరంలా వుంది. హొయిచిని భటులు రాజుగారి ముందుకు తీసుకువెళ్ళి తివాచీ మీద కూర్చోబెట్టారు. హైకీతెగవారి వీరమరణాన్ని వర్ణించే విషాదఘట్టాలను గానం చేయమని రాజుగారు కోరారు.

హొయిచి గానం మొదలుపెట్టగానే అన్నివైపుల నుండి చప్పట్లు వినిపించాయి. గానం కొనసాగే కొలది మెచ్చికోలు శబ్దాలు

అణిగిపోయి సభ మొత్తం వెక్కిళ్ళు, ఏడుపుల ధ్వనులతో నిండిపోయింది. గానం ముగిశాక రాజుగారు హెయిచీని మరో ఆరుదినాలపాటు వచ్చి రోజూ గానం చేయమని కోరారు. కార్యక్రమం తరువాత సమురాయివీరుడు అతనిని దేవాలయంలో వదలిపెట్టి మళ్ళీ రేపు వస్తానని వెళ్ళిపోయాడు.

మరునాటి రాత్రి కూడా ఆ వీరుడు వచ్చి హెయిచీని వెంటబెట్టుకొని వెళ్ళాడు. చీకటిలో ఒంటరిగా బయటికి వెళుతున్న హెయిచీని గమనించిన దేవాలయపరిచారకులు అతణ్ణి అనుసరించారు. దట్టమయిన పొగమంచు కారణంగా అతడు పోతున్న జాడ కనుక్కోలేక నలువైపులా వెదకడం ప్రారంభించారు. అలా వెతుకుతుండగా వారికి దూరం నుండి హెయిచీ గానం వినిపించింది. గానం వినిపించిన దిశగా నడుస్తూ వాళ్ళొక శ్మశానం చేరారు. శ్మశానం మూలలో హెయిచీ ఒంటరిగా కూర్చొని గానం చేస్తున్నాడు. పరిచారకులు అతణ్ణి లేవదీసి ఆలయానికి తీసుకొచ్చి విహారంలోని పెద్దభిక్షువుకు జరిగిన విషయం చెప్పారు. హెయిచీ గానం చేసింది రాజదర్బారులో కాదు, శ్మశానంలోని దయ్యాల సమూహానికని పెద్దభిక్షువు గ్రహించాడు. ఇలా వదిలివేస్తే ఏడవదినం గానం తరువాత హెయిచీ చంపబడతాడని కూడా గ్రహించాడు. మరుసటిదినం హెయిచీ దయ్యాలకు కనబడనీయకుండా చేయాలని ఒక భిక్షువును పిలిచి, హెయిచీ దేహమంతా హృదయ సూత్రాన్ని వ్రాసిపెట్టమని ఆదేశించాడు. భిక్షువు వెంటనే బ్రష్షు, రంగులు తీసుకుని, హెయిచీ దేహమంతా హృదయసూత్రమంత్రంతో నింపివేసి, అతణ్ణి రాత్రంతా మౌనంగా వుండమని ఆదేశించి వెళ్ళిపోయాడు. సమురాయివీరుడు వచ్చిన అలికిడి అయ్యింది. అయినా హెయిచీ మౌనంగా వుండిపోయాడు. ఉన్నట్టుండి అతని రెండు చెవులు ఎవరో పుటుక్కున త్రెంచివేశారు. భరించరాని బాధను దిగమ్రింగి హెయిచీ అరవకుండా మౌనంగా వుండిపోయాడు.

మరుసటిదినం ఉదయం పెద్దభిక్షువు, చిన్నభిక్షువు వచ్చి చూస్తే రక్తం కారుతున్న చెవులతో హొయిచీ కనిపించాడు. తను చేసిన తప్పు జ్ఞాపకం వచ్చి చిన్నభిక్షువు పశ్చాత్తాపంతో కృంగిపోయాడు. హృదయమంత్రంలోని 'ఏవం మయా శ్రుతమ్' అనే మొదటి వాక్యాన్ని హొయిచీ చెవుల మీద వ్రాస్తే బాగుంటుందనుకుని మిగతా సూత్రాన్ని దేహమంతా వ్రాసి, చివర చెవుల సంగతి మరిచిపోయాడు. అందువల్ల హృదయ సూత్రం లేని హొయిచీ చెవులను దయ్యం త్రెంచుకుని పోయింది. అంటే హృదయసూత్రం భూతప్రేతపిశాచాలను దగ్గరికి చేరదనివ్వదని బౌద్ధుల నమ్మకం.

(శ్రీబోధచైతన్యగారి 'ప్రజ్ఞాపారమిత' సౌజన్యంతో)

సద్గురు సర్వసేవాట్రస్టునిధికి ఈక్రిందివారు పైకం పంపినారు

1. శ్రీమతి మానస పోతిరెడ్డి (హైద్రాబాద్) - రూ. 10,000/-
2. పి.మునికృష్ణయ్య, ఎం.డి., పరాశక్తి ఇండస్ట్రీస్ (హైదరాబాద్) - రూ. 20,000/-
3. శ్రీమతి డి.రత్నప్రభ (తిరువణ్ణామలై) - రూ. 10,000/-
4. జె.వి.ఎం.నాయుడు (విశాఖపట్నం) - రూ. 20,000/-
5. సిహెచ్. మార్కొండయ్య (శ్రీకాళహస్తి) - రూ. 20,000/-
6. ఐతా మురళీకృష్ణ (శ్రీకాళహస్తి) - రూ. 10,116/-
7. గరికపాటి రమేష్‌బాబు (శ్రీకాళహస్తి) - రూ. 20,001/-
8. వి.దుర్గాభవాని (తిరుపతి) అన్నదానానికి - రూ. 10,000/-

వీరందరిని గురుపరంపర అనుగ్రహించుగాక

వేదాన్తభేరి పోషక చందా ఈ క్రిందివారు పంపినారు

1. సాయిబాబా మందిరం (కోట) - రూ. 3000/-
2. డా॥ ఆచార్య కె. ప్రతాప్ గారు(తిరుపతి) - రూ. 3000/-
3. యళ్లగుంట్ల సెంట్రల్ లైబ్రరీ (యళ్లగుంట్ల) - రూ. 3000/-

అమృతానుభవము

మూలము :
శ్రీసంత్ జ్ఞానేశ్వర్

అనువాదము :
నైనారు అప్పాస్వామి

మంత్రతంత్రమల్లేసెడి మంత్రవాది
దయ్యము బిల్చిపలికించు తంతువోలె
మాటదేవుని భ్రాంతిగ మార్చివేయు
తానె నామరూపంబుల దాల్చినటుల 41

దేహమందున జేరి సందియము లేక
బంధములజిక్కె నాత్మ సంపర్కమంది
మంత్రజపమున నాత్మ స్వతంత్రమగును
ఆత్మ తానుగ మాటల కందుచుండు. 42

ఉదయ భానుడు చీకటి నుగ్గుజేయు
కాని, మాటకు సూర్యుని ఘనపథంబు
నివ్వగాలేము యత్నించి యెపుడుగాని
మాట దెల్పునిష్టానిష్ట మార్గములను 43

వాంఛగలుగ నాధ్యాత్మభావంబులందు
మాట మటుమాయమైపోవు మనమునందు
మాట మంచితనము నెట్లుసూటిగాను
వర్ణనము జేయ వీలగు వసుధయందు? 44

జ్ఞాపకంబు గల్గించు జనుల కదియె
మాటకున్నట్టి ఈ శక్తిమనుజుడెరుగు
కాని సంబంధమిసుమంత యేని లేదు
బ్రహ్మమునకును జ్ఞాపకపటిమకరయ 45

దేవీమాహాత్మ్యము

- డా॥ఎ.తారాలక్ష్మి ఎం.ఏ., ఎం.ఇడి., పిహెచ్.డి.

మేధస ముని సురధునితో చెప్తున్నాడు. “రాజా దేవతలు స్తోత్రం చేస్తుండగానే, పార్వతీ దేవి గంగాజలంలో స్నానం చేయడానికై అక్కడకు వచ్చి అక్కడ ఉన్న దేవతలను జూచి, అందమైన కనుబొమలను ముడిచి మీరు స్తుతిస్తున్నది ఎవరిని? అని అమాయకంగా అడిగింది. వెంటనే ఆమె శరీర కోశం నుండి శుభమూర్తి అగు ఒక దేవత వెలుపలకు వచ్చి అమ్మ ప్రశ్నకు ఇలా సమాధానం ఇచ్చింది. “శుంభాసురునిచే తిరస్కరింపబడి, నిశుంభుని చేత యుద్ధమున ఓడించబడిన దేవతలు ‘నన్ను’ గూర్చి ఈ స్తోత్రాన్ని చేశారు అన్నది.

పార్వతీదేవి శరీర కోశం నుండి వెలువడినందున ఆమె కౌశికి అనే పేరుతో లోకాలలో కొలవబడింది. కౌశికి పార్వతి శరీరం నుండి బయల్వెడలగనే పార్వతి నల్లని కౌశికారూపము ధరించింది. ఇలా ఉద్భవించిన కౌశిక హిమాలయ పర్వతాలను నివాసంగా చేసుకొని విహరింపసాగింది.

అతిలోక సౌందర్యంతో ప్రకాశించుచున్న అంబిక (కౌశిక)ను చూచి శుంభ, నిశుంభులు ఆశ్చర్యంతో పరుగు పరుగున శుంభుని చేరి అతనితో “మహారాజా అత్యంత మనోహరమైన, సౌందర్యవతియైన ఒకానొక స్త్రీ హిమాలయ పర్వత ప్రాంతాలను ప్రకాశింపజేస్తూ తిరుగాడుతూ ఉంది. అంతటి అత్యుత్తమ సౌందర్యరాశిని ఎవ్వరు కూడా, ఎచట కూడా చూచి ఉండరు. దయచేసి ఆ దేవి ఎవరో తెలుసుకొని తక్షణమే మీ సొంతం చేసుకోవలసింది. దైత్యేశ్వరా!

మీరు ఆ స్త్రీని తప్పక చూడవలసింది. ప్రభూ! ముల్లోకాలలో గల విలువైన రత్నాలు, గజాలు, అశ్వాలు, అన్నీ ఇప్పుడు నీ ఇంటనే ఉన్నాయి. గజరత్నమగు ఐరావతాన్ని ఇంద్రుని వద్ద నుండి నీవే గ్రహించావు. పారిజాతవృక్షము, ఉచ్చైశ్రవమను గుర్రం కూడా నీచే తేబడినవి. పూర్వం బ్రహ్మకు చెందిన అద్భుతమైన హంసలతో పూన్చబడిన అద్భుత విమానం కూడా నీ ముంగిట ఉన్నది. ధనాధిపతియైన కుబేరుని వద్ద నుండి తేబడిన మహా పద్మము, సముద్రునికి చెందిన "కింజల్కిని" అను పేరు గల, ఎన్నటికీ వాడిపోని తామరపూలదండ కూడా నీవద్దనే ఉన్నది. బంగారు వర్షాన్ని కురిపించే వరుణుని ఛత్రము నీ వెంట వున్నది. ప్రజాపతి వద్ద గల ఉత్తమ రథము, యముని శక్తి రూప ఆయుధమైన "ఉత్క్రాంతిదములు" కూడా నీ వద్దనే ఉన్నాయి. సముద్రంలో పుట్టిన సమస్త రత్నజాతులను, సముద్ర రాజు యొక్క పాశము నీ సోదరుని వద్ద కలవు. రాజా! ఇలా నీవు విశ్వంలోని విలువైన రత్నాలన్నింటినీ, నీ కైవశం చేసుకున్న వాడవు. శుభమూర్తి యగు ఈ స్త్రీ రత్నమును నీవేల చేపట్టలేదు?" అన్నారు.

చండముండుల మాటలు విని శుంభుడు సుగ్రీవుడు అనే రాక్షసుని దేవి వద్దకు దూతగా పంపెను. దూతతో శుంభుడు "పుత్రా నీవు ఆ సుందరి వద్దకు చేరి, వెంటనే నా వద్దకు రమ్మని నా మాటగా చెప్పు. ఆమె సంతోషంతో త్వరితంగా నా వద్దకు వచ్చునట్లు లౌక్యంతో కార్యాన్ని నెరవేర్చు" అన్నాడు.

హిమవత్పర్వతంపై అత్యంత రమణీయమైన ప్రదేశంలో విహరించుచున్న అంబిక వద్దకు సుగ్రీవాసురుడు చేరి, ప్రియంగా ఇట్లు పలికెను. "దేవీ! రాక్షస ప్రభువగు శుంభుడు మూడు లోకములకు

సార్వభౌముడు, వారి దూతగా నేను మీ కడకు వచ్చినాను. సర్వ దేవతలు ఎవరి ఆజ్ఞనైతే శిరసా వహించుచున్నారో, దేవతలందరినీ ఎవరు త్రుటిలో ఓడించినారో వారు చెప్పమన్న మాటలను మీకు విన్నవించుకొనుచున్నాను అంటూ దేవీ మా శుంభ మహారాజు మీతో ఇలా చెప్పమన్నారు, "దేవీ! మూడు లోకాలన్నీ నావి. దేవతలందరూ నాకు వశులు. మరియు యజ్ఞ భాగాలన్నీ నేనే అనుభవించు చున్నాను. ముల్లోకాలలో శ్రేష్ఠమైన రత్నరాశులన్నీ నా అధీనంలోనే ఉన్నాయి. ఇంద్రుని ఐరావతము నాచే తేబడినది. పాలకడలిని చిలికినపుడు పుట్టిన ఉచ్చైశ్రవమును దేవతలు భక్తితో సమర్పించారు. ఓ సుందరాంగీ! దేవతలవద్ద, గంధర్వుల వద్ద, నాగుల వద్ద ఉన్న అత్యంత విలువైన వస్తువులన్నీ ప్రస్తుతం నా వద్దనే వున్నాయి. దేవీ! నిన్ను మేము సృష్టిలోని స్త్రీలందరిలోనూ రత్నసమానమైన దానిగా తలచుచున్నాము.

అట్టి విలువైన నీవు నా వద్ద ఉండుటే ఉచితము. ఎందు వలన అంటే రత్నతుల్యమగు వస్తువులన్నింటినీ అనుభవించువారము మేమేకదా! కాబట్టి కోమలాంగీ నీవు నన్ను గానీ లేక పరాక్రమ శాలియగు నా తమ్మునిగానీ సేవింపుము" అని పలికి సుగ్రీవాసురుడు అమ్మా! మా మహారాజు చెప్పమన్న మాటలనన్నింటినీ పొల్లుపోక మీకు నివేదించితివి. మా మహారాజును వివాహమాడినచో అసమానమగు సంపద నీకు లభించును. నీవు చక్కగా ఆలోచించి మంచి నిర్ణయిం తీసుకొని మా మహారాజును వివాహమాడుము" అని పలికి దేవి ఇచ్చే సమాధానం కొరకై ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు సుగ్రీవాసురుడు.

సృష్టి ఆవిర్భవించింది ఓంకార నాదం నుండే. మనం అనుదినం ఆ నాదంలోనే నివసిస్తున్నాం. సృష్టిలయమైనప్పుడు మిగిలేది ప్రణవనాదమే

వినమ్రత అంటే చేతకానితనం కాదు

- డా॥ పులివర్తి కృష్ణమూర్తి

వాల్మీకి రామాయణం అయోధ్యకాండలో రామ సద్గుణ వర్ణనము వాల్మీకి మహర్షి గావించారు. రాముడు సౌందర్యశాలి. పరాక్రమవంతుడు. అసూయ లేనివాడు. ఎల్లప్పుడూ ప్రశాంత చిత్తుడైన రాముడు మృధువుగానే మాటలాడును. ఎవరైనా పరుష వాక్యములు పలికినా కూడా దానికి ప్రత్యుత్తరము చెప్పడు. ఎవరైననూ ఏ విధముగానైననూ - ఏ ఒక్క ఉపకారమైన చేసినచో దానికే నిండు మనస్సుతో సంతోషించును. ఎవరు ఎన్ని అపకారములు చేసినను వాటిని స్మరింపడు. రాముడు మహాబుద్ధిశాలి. మధురముగా మాటలాడువాడు. పరాక్రమవంతుడు. అయిననూ తనకున్న పరాక్రమాతిశయమును చూచుకొని గర్వించనివాడు. అతడెన్నడును అసత్యమాడి ఎరుగడు. అన్ని విషయాలు తెలిసినవాడు.

పెద్దలకు సగౌరవముగా ఎదురేగి పూజించువాడు. ప్రజలకు అతనిపై ఎంత ప్రేమ వుండేదో అతనికి కూడా అంత ప్రేమ ఉండేది. అభ్యాసము చేసే సమయంలో అవకాశం లభించినపుడు రాముడు శీలవృద్ధుల వద్దకును, జ్ఞాన వృద్ధుల వద్దకును, వయోవృద్ధుల వద్దకును, సత్పురుషుల వద్దకు వెళ్ళి వారితో సంభాషించేవాడు. అతడు దయాళువు. కోపమును జయించిన వాడు. బ్రాహ్మణులకు ఎదురేగి సన్మానించువాడు. దీనులను చూచి జాలి చెందువాడు. ధర్మము లన్నియు తెలిసినవాడు. ఎల్లప్పుడునూ తనను తాను అదుపులో ఉంచుకొనేవాడు.

పరిశుద్ధవర్తనుడు. శ్రేయస్కరములుకాని అకార్యములయందు ఆసక్తిలేనివాడు. పండితుడు. ధర్మవిరుద్ధములైన కథలయందు అభిరుచిలేనివాడు. వరుసగా యుక్తులను చూపుట, మాటలాడుట

మనకు స్ఫూర్తి ఇచ్చినవాడు. ఎక్కడ ఆరోగ్యముందో. మనకుడు
మంచి వ్యక్తిత్వము కలవాడు. అందమైన. దేహము కలవాడు
ఏ చెడునూ చూడడు. ఏ చెడునూ వినడు. ఏ చెడు మాటలనూ ఆడని
వాడు. హృదయంలో ఉన్న సౌమ్యము ప్రతిబింబించేవాడు. లోకంలో
ఉన్నటువంటి ఏకైక సత్పురుషుడు. సాధు స్వభావుడు. ధైర్యము కలవాడు
సత్యమునే పలుకువాడు. బుద్ధిమత్తను కలవాడు. ఓర్పును కలవాడు
సహనమునకు. ఆవేశం లేనివాడు. క్రోధమును జయించినవాడు.
గర్వము. మత్సరము లేనివాడు. ఏ ప్రాణికీ కూడ అపకారం చేయడు
ఇంతటి మహానుభావుడు. ఎవ్వరినైనా తానే ముందు పలకరించేవాడు.
తాను ఎంత బలవంతుడైనా ఏ మాత్రం బలగర్వం లేదు వినయ శీలి.
ఎంత గొప్పవాడైనా తాను ఒదిగి ఉండేవాడు.

లోకంలో సత్పురుషులు అందరూ ఎంతో వినయంగానూ, విధేయతలతోనూ, వినమ్రంగానూ మహోన్నతమైన కార్యాలు సాధించారు. అసలు వినమ్రత అంటేనే అందరిలోనూ భగవంతుణ్ణి దర్శించే ప్రయత్నమే. వినయవిధేయతలున్న వారే భగవంతుడి కృపకు పాత్రులవుతారు. మానవుణ్ణి జ్ఞానపథం వైపు నడిపిస్తూ, విజ్ఞాన కాంతులు నింపే విద్య కూడా వినమ్రత లేకపోతే రాణించదు. శోభిల్లదని పురాణాలు చెబుతూ వున్నాయి. వినమ్రంగా వుండటం ఆత్మన్యూనతగా భావిస్తున్నారు అజ్ఞానులు కొందరు. కానీ విధేయత అనేది ఒక మానవీయమైన సౌజన్య లక్షణం. స్వాభిమానం పెరిగితే మనిషిలో గర్వం, అహంకారం అధికమవుతాయి. మనకు తెల్సిందేదో మనకు తెలుసు. మనకు తెలియంది ఏదో మనకు తెలియదు అన్న విషయం తెలిసేసరికి, హృదయంలోని అహంకారపు పొరలు కరిగి. వినమ్రతాభావం ప్రవేశిస్తుంది.

మృదుమధురమైన ఫలసంపదను ఇచ్చే వృక్షాలు ఫలభారంతో వంగి కనిపిస్తాయి. ప్రాణికోటికి జీవధారను అందించే మేఘాలు భూమాతకు దగ్గరగా ఉన్నట్లుగా వినయంగా కనిపిస్తూ వర్షధారలు

కురిపిస్తాయి. నీరు పల్లాన్ని ఆశ్రయిసస్తూ సమస్త జీవులకూ అందుబాటులో వుంటున్నది. ఈ విధంగా ప్రకృతి మొత్తం వినమ్రతతో కనిపించి మానవాళికి సేవచేస్తోంది. వినమ్రత మానవ జీవితానికి ఆభరణం వంటిది. దానివలన మనిషి గుణాలు మరింతగా పరిమళిస్తాయి. పండితుడి పాండిత్యంగానీ, ధనవంతుడి ధనంగానీ, బలవంతుడి బలంగానీ, గుణవంతుడి నమ్రతగానీ కేవలం లోకహితం కోసమే వినియోగం కావాలని నీతికోవిదులు సెలవిచ్చారు. వినమ్రత మనిషిని మంచిమార్గం వైపు నడిపిస్తుంది. విలువలతో కూడిన జీవన మార్గాన్ని చూపిస్తుంది. అందుకే ఉత్తముడైన మనిషి ఎవ్వరినీ ఎగతాళి చేయకుండా, అసభ్యకరంగా ప్రవర్తించకుండా, పెద్దలపట్ల గౌరవంగా ఉంటాడు. వినమ్రత ఒక సంపదగా భావించాలి.

మీకు తెలుసా !

1. సప్త ఋషులు – కశ్యపుడు, అత్రి, భరద్వాజుడు విశ్వామిత్రుడు, గౌతముడు, వశిష్ఠుడు, జమదగ్ని.

2. I. కృతయుగము – 17,28,000 సంవత్సరాలు
II. త్రేతాయుగము – 12,96,000 సంవత్సరాలు
III. ద్వారపరయుగము – 8,64,000 సంవత్సరాలు
IV. కలియుగము – 4,32,000 సంవత్సరాలు

3. ఎనిమిది విధవివాహాలు – 1.బ్రాహ్మము, 2.దైవము, 3.ఆర్షము, 4.ప్రాజాపత్యము, 5.అసురము, 6.గాంధర్వము, 7.రాక్షసము, 8.పైశాచికము (మహాభారతం నుండి)

4. ఈశ్వరుని పంచముఖాలు – నాలుగు దిక్కులలో నాల్గు ముఖాలు. 1.సద్యోజాత, 2.వామదేవ, 3.అఘోర, 4.తత్పురుష. ఐదవ ముఖం ఈ నాల్గింటి పైన ఉంటుంది. ఇది ఈశానుడు. ఈ పంచముఖం అన్నిటిని అదుపులో ఉంచుకొంటుంది.

దివ్యజనని శారదాదేవి ప్రబోధం

- శ్రీమతి గంగవరం శ్రీదేవి, తిరుపతి.

ప్రపంచ ఆధ్యాత్మిక చరిత్రలో ఎక్కడా కనిపించని దివ్య దంపతులు శారదా రామకృష్ణులు. కాళీమాతచే నియంత్రించ బడ్డ ఒకే ఆత్మ రెండు శరీరాలుగా అద్భుత లీల సలిపారు. శారదా రామకృష్ణుల ఏకత్వం, అపూర్వమైనది. జగజ్జననీ జనకులైన శివపార్వతుల అర్ధనారీశ్వర తత్వమే ఇందులో ప్రతిబింబిస్తున్నది. కామవాసన లేని వినిర్మలమైన, విశిష్టమైన మహత్వపూర్ణ దాంపత్యం వారిది.

కలకత్తాకు 6 మైళ్ళ దూరంలో ఉన్న దక్షిణేశ్వరంలో 1885 సంవత్సరంలో రాణి రాస్మణి నిర్మించిన భరతారిణి కాళికాలయంలో పూజారిగా ఉన్న శ్రీరామకృష్ణులు అచంచలభక్తి విశ్వాసాలతో, తీవ్రసాధనతో, మహావ్యాకులతతో ఉత్తమధ్యాన గరిష్ఠతతో, ఎనలేని పరిత్యాగ వైరాగ్య భావాలతో, ప్రగాఢ సాక్షాత్కార కాంక్షతో ఆ జగజ్జనని సాక్షాత్కరింప జేసుకొన్న దివ్యపురుషులు. యావత్ ప్రపంచంలో ఏ ఆధ్యాత్మిక మహనీయుడు చేయనన్ని, చేయలేని అనితర సాధ్యమైన అనేక సాధనలను, భావాలను, మార్గాలను, పద్ధతులను, సంప్ర-దాయాలను తీవ్రతపనతో అనుష్ఠించి సర్వదేవీదేవతా సాక్షాత్కారం పొందడమేకాక వారందరినీ తమలో లీనం చేసుకున్న అనితర సాధ్య అవతార పురుషులు.

అటువంటి మహాచార్యునికి దీటైన మేటి పావనస్త్రీమూర్తి దివ్యజనని శారదాదేవి. 5 సం॥ల వయసులో 24 సం॥ల శ్రీరామకృష్ణులను వివాహం చేసుకున్న శారదా గురువుల

నిర్యాణానంతరం 33 సం॥ జీవించి రామకృష్ణులచే ప్రారంభించబడ్డ అపూర్వ సన్యాస సంఘానికి గొప్ప ఆలంబన శక్తిగా, ప్రచోదక శక్తిగా, ప్రభావిత శక్తిగా మహత్వపూర్ణ పాత్ర పోషించింది. రామకృష్ణ సంఘం ఆవిర్భావంలో, వికాసంలో ఆ తల్లి ప్రధాన పరిచాలక శక్తి !!

శ్రీరామకృష్ణుల సన్యాస శిష్యులు స్వామి వివేకానంద, స్వామి బ్రహ్మానంద, స్వామి రామకృష్ణానంద మొదలైన మహనీయులు, గృహస్థ శిష్యులైన దుర్గా చరణ్ నాగ్ మహాశయుడు, గిరీష్‌చంద్రఘోష్ మొదలైనవారు, యోగీన్ మా, గౌరీమా లాంటి శిష్యురాళ్ళు అందరూ శారదమ్మ తల్లిని సాక్షాత్తు జగజ్జననిగా, సజీవదుర్గగా దర్శించారు. అటువంటి మాతృదేవి, సంఘజనని, సర్వకాలాలకు, సర్వజనులకు వర్తించే అపూర్వ జీవిత సత్యాలను మూడు అంశాలుగా చెప్పారు. ఇవి పాటించడం వలన జీవితాలు ఏవిధమైన అసంతృప్తులకు, ఆందోళనలకు, ఆవేదనలకు లోను కాకుండా ఎంతో సరళంగా, నిర్మలంగా, ఆనందంగా కొనసాగుతూ యున్నది ఎంతో యథార్థం! అవి – 1. స్వీకరణ, 2. సర్దుకుపోవడం, 3. అత్యున్నత సత్యంతో సంబంధం.

1. స్వీకరణ :– మనము జన్మించిన కుటుంబ పరిస్థితులను, ఆర్థిక పరిస్థితులను ఉన్నవి ఉన్నట్లుగా స్వీకరించడం! ఈ జీవితంలో మనకు ప్రాప్తించిన ఈ పాత్రను ఎంతో సమర్థవంతంగా, సముచితంగా నిర్వర్తించాలి. అది ఎంత చిన్న పాత్ర అయినా సరే. ఒక నాటకంలో రెండు పాత్రలలో ఇద్దరు స్త్రీలు నటిస్తున్నారనుకొందాం. ఒకటి రాణి పాత్ర, రెండోది భిక్షగత్తె పాత్ర. ఈ భిక్షగత్తె పాత్రధారిణి ఆ రాణి పాత్రతో పోల్చుకోకుండా తన నటనా కౌశలాన్ని అత్యంత ప్రతిభావంతంగా, సమర్థవంతంగా ప్రదర్శించినప్పుడు ఆ భిక్షగత్తె పాత్ర గొప్ప ప్రశంసలు పొందుతుంది. అదేవిధంగా నిజజీవితంలో

కూడా అందం, ఐశ్వర్యం, అధికారం, హోదా ఇవన్నీ ఉన్న స్త్రీ కంటే, నిర్మలమైన, పవిత్రమైన అంతఃకరణ, సంస్కారవంతమైన ఉన్నత విలువలతో జీవితాన్ని గడిపే స్త్రీనే మహనీయులు గౌరవిస్తారు అని శారదమ్మతల్లి ఎంతో చక్కగా చెపుతారు.

ఇదే విషయాన్ని మనకు భాగవతం కూడా చెప్తున్నది. వామనావతార ఘట్టంలో బలి చక్రవర్తి, వామనమూర్తుల సంభాషణలో వామనావతారంలోని జగద్గురువు శ్రీమన్మహావిష్ణువు ఇలా చెప్తున్నారు.

వ్యాప్తిం బొందక వగవక, ప్రాప్తంబగు లేశమైనఁ బదివేలనుచుం
దృప్తిం జెందని మనుజుఁడు, సప్తద్వీపముల నయినఁ జక్కంబడునే?

తనకు లభించింది కొంచెమైనా సరే, ఏ విధమైన న్యూనతకు లోను కాకుండా అదే పదివేలుగా భావించి తృప్తి చెందాలి. అలా తృప్తి చెందనివాడికి సప్తద్వీపాల సంపదలు వచ్చిపడినా కూడా తృప్తి కలగదు. దొరికిన దానితో సంతోషపడేవాడు ముల్లోకాలలోనూ గౌరవింపబడతాడు. భగవంతుడు ప్రసాదించిన జీవితాన్ని ప్రేమతోనూ, వినమ్రతతోనూ స్వీకరించాలని మాతృదేవి బోధ.

5 సంవత్సరాల పసి వయసులో 23 సంవత్సరాల శ్రీరామకృష్ణులను వివాహం చేసుకున్న శారద జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు, అవమానాలు, అవహేళనలు, దారిద్ర్య పరిస్థితులు ఎన్నెన్నో! ఈ దుఃఖాలన్నిటినీ తపస్సులుగా మాతృదేవి స్వీకరించింది. "భగవంతుడు మనకిచ్చిన వరప్రసాదం దుఃఖం. అది ఆయన అవ్యాజ కరుణకు ప్రతీక అని నా విశ్వాసం" అని చెప్పగలిగిన ఆ తల్లి దుఃఖాతీత సమున్నత ఆధ్యాత్మిక స్థితిని సంతరించుకోవడానికి భగవంతుడు ప్రసాదించిన కానుకలు కష్టాలు అని చెప్తారు. ఇది ఎంత మహత్తరమైన అంశమో, సాధనో, గుణపాఠమో మనం గ్రహించాలి. (సశేషం)

శ్రవణవిధి

– శతావధాని అముదాల మురళి (తిరుపతి)

పరిపూర్ణ పరబ్రహ్మమును గూర్చి శ్రవణము చేయడమే సాధన. బ్రహ్మజ్ఞానము శ్రవణము ద్వారానే కలుగుతుంది. శ్రవణమే సాక్షాత్సాధన. వేదాంత శాస్త్రమును అభేద బోధక శ్రోత్రియ బ్రహ్మనిష్ఠుడైన సద్గురువు ద్వారా వినాలి. సాధన చతుష్టయ సంపత్తి గలిగిన శ్రవణాధికారి శాస్త్ర శ్రవణానంతరం మనన, నిధిధ్యాసలు ఆచరించాలి. వివిధ ఉపమల చేత గురువు బోధించెడి బాహ్యప్రపంచ అస్థిరత్వాన్ని, పరబ్రహ్మము యొక్క సచ్చిదానంద స్వరూపాన్ని అవిచ్ఛిన్న తైలధారవలే మననం చేసి, నిధిధ్యాస ద్వారా సుస్థిరం చేసుకోవాలి. ఆ విధంగా సుస్థిరపడిన అంతఃకరణమునందు కలిగే అచంచలస్థితికే బ్రహ్మజ్ఞానమని పేరు.

సాధకులు రెండు వర్గాలుగా ఉంటారు. అనాత్మలోకములైన మనుష్య, పితృ, దేవలోక భోగముల కొరకు కర్మోపాసన చేసే సాధకులను రాగవంతులంటారు. స్వర్గాది భోగములు అనిత్యములని తెలిసి వాటిపట్ల భ్రాంతిని విడిచి సద్గురు సన్నిధానంలో వేదాంత శాస్త్రాన్ని శ్రవణం చేసే సాధకులను ముముక్షువు లంటారు. వీరు జ్ఞానము వలన నిత్యము, పరమానందము ఆత్మాభిన్నమైన స్థితిని పొందెదరు.

రాగవంతులకు శ్రవణము ఐచ్ఛికము. కామ్యకర్మము. వారు నిత్యము శ్రవణము చేయరు. అలా చేయకపోయినా వారికి ప్రత్యవాయదోషము కలుగదు. విహిత కర్మలను ఆచరించక పోయినా, నిషిద్ధ కర్మలను ఆచరించినా కలిగే దోషమునకే ప్రత్యవాయదోషమని పేరు. రాగవంతుల లక్ష్యం స్వర్గాది భోగలోకములు, కావున వారు

నిత్య నైమిత్తికాది కర్మలను ఆచరించనిచో వారికి ప్రత్యవాయదోషం కలుగుతుంది. రాగవంతులు ఎప్పుడో ఒక పర్యాయం లౌకిక వ్యవహారాల నడుమ వెసులుబాటు చేసుకొని విన్నా వారికి పుణ్య ప్రాప్తి, తద్వారా ఉత్తమలోకావాసం కలుగుతాయి. ముముక్షువునకు వేదాంతశ్రవణము నిత్యకర్మ. వైరాగ్యవంతునికి ఫలప్రాప్తి నొసగు కీలకము వేదాంతశ్రవణమే. గృహస్థులైనా, వానప్రస్థులైనా, సన్న్యాసులైనా మోక్షమును పొందాలంటే వేదాంతశ్రవణం అనునిత్యం చేయాలి. ముముక్షువునకు శ్రవణం చేయనిచో ప్రత్యవాయదోషం వస్తుంది.

శ్రవణం ద్వారా సాధకునికి స్పష్టత ఏర్పడుతుంది. ఈశ్వర రచితమైన బాహ్యప్రపంచం, ఈ బాహ్యప్రపంచవాసనల వలన జీవుని అంతరంగంలో జీవరచితమైన మనోమయ ప్రపంచము రెండు బంధానికే కారణములై ఉండగా, ప్రారబ్ధ కర్మమును అనుభవించుటకు గాను దేహము ఆవశ్యకము, ఆ దేహమునకు ఈశ్వర రచిత బాహ్యప్రపంచము ఆలంబనము. కనుక దానిని ద్వేషించి నాశనము చేయుటకు గాని, విడచి పెట్టుటకు గానీ సాధ్యము కాదు. ఎందుకనగా ఈ ప్రపంచము పంచభూత నిర్మితమైనది. కావున త్యాగార్హమైనది జీవరచిత మనోమయ ప్రపంచమే. ఇల్లు, వాకిలి, ఇల్లాలు, పిల్లలు సాధకునికి ఉండవచ్చు. కానీ అవి అతని అంతఃకరణలో ఉండరాదు. గురుమూలక శ్రణమువల్ల. బాహ్యా ప్రపంచము మిథ్య యని భావిస్తే దానిపట్ల అంతరంగంలో బంధం ఏర్పడకుండా ఉంటుంది.

జీరచిత మనోమయ ప్రపంచంలో కామక్రోధాది అరిషడ్వర్గములు, ఈషణత్రయాదులు వేదాంత శాస్త్ర శ్రవణానికి తీవ్ర ప్రతిబంధకాలు. వీటిని శ్రవణమునకు ముందే విడనాడాలి. లేదా శ్రవణమునకు ప్రాథమిక ఫలంగానైనా విడనాడాలి. కామాదులు

శ్రవణ విషయాన్ని తప్పుదారి పట్టించి "నేను సాధకుడను" అనే అహంకారాన్ని పెంపొందింప చేస్తాయి.

అపూర్వ విధి, నియమవిధి, పరిసంఖ్యావిధి అని శ్రవణవిధి మూడురకాలు. పరబ్రహ్మతత్త్వము ప్రత్యక్షాది ప్రమాణాలచేత తెలియబడదు. అందుకే దానికి అప్రమేయమని పేరు. అయితే వేదాంత శాస్త్రము చేత బోధింపబడుతుంది. అందుకే వేదాంత శాస్త్రాన్ని మాత్రమే శ్రవణం చేయాలి అన్నది అపూర్వవిధి. సాధకునియందు జీవేశ్వర భేదము, జీవ-జీవ, ఈశ్వర-జడ, జీవ-జడ, జపదార్థముల పరస్పర భేదము భ్రాంతిరూపంలో ఉంటుంది. ఈ భ్రాంతిని పోగొట్టి అద్వితీయ పరబ్రహ్మ తత్త్వమును బోదించే సద్గురు సన్నిధిలో శ్రవణం చేయాలన్నది నియమవిధి. జీవేస్వరాది భేదమును ప్రబోధించు వారి వద్ద శ్రవణము చేయకూడదు. ప్రకరణోచితార్థజ్ఞానము తెలియనిచో శ్రుతుల యథార్థజ్ఞానము బోధపడదు కనుక వేదాంత శాస్త్రాన్ని స్వయంగా చదువకూడదు. అనేకమైన శాస్త్రములు, అనంతమైన సాహిత్యము లోకంలో ఉన్నది. ఈ శాస్త్రాలన్నీ చిత్తభ్రమకు కారణాలు. అందువల్ల ముముక్షువైనవాడు వేదాంతశాస్త్రాన్ని మినహా మరే ఇతర శాస్త్రాలనూ అధ్యయనం చేయరాదు అని బోధించునది పరిసంఖ్యావిధి.

సాధన చతుష్టయ సంపన్నుడైన శ్రవణాధికారి పై విషయాలను దృష్టిలో ఉంచుకొని శ్రవణం చేయాలి. రాగి పాత్రను ప్రతిదినమూ శుభ్రపరచినట్లు అంతఃకరణంలో తత్త్వం స్థిరపడే వరకు శ్రవణం చేస్తూనే ఉండాలి. పాత్రలో నీరుపోయాలంటే దానికి రంధ్రం ఉండరాదు, అది శుభ్రంగా ఉండాలి, ముఖ్యంగా అది బోర్లించి ఉండరాదు. వేదాంత శాస్త్ర శ్రవణానికి కూడా ఈ మూడు విషయాలు అనువర్తిస్తాయి. శ్రద్ధ, అంతఃకరణ శుద్ధి, మనన నిధిధ్యాసలు శ్రవణవిధికి మూలాలు.

శ్రీమదాంధ్ర మహాభాగవతం

- ఆచార్య జిక్కంపూడి మునిరత్నం, తిరుపతి

(గత సంచిక తరువాయి)

తల్లిదగ్గర అనుమతి తీసుకొని బయలుదేరిన కపిలాచార్యుడు కన్నతండ్రి ఆశ్రమాన్ని విడిచి ఉత్తరదిశగా నడిచాడు. సిద్ధులు, చారణులు, గంధర్వులు, అప్సరసలు, మునులూ ఆయనకు నమస్కరించారు. క్రమంగా కపిలుడు సముద్రతీరం చేరుకున్నాడు. సముద్రుడు ఆయనకు కానుకలు సమర్పించి పునీతుడయ్యాడు.

ఈ ఉపాఖ్యానం నాకు తోచినవిధంగా నీకు చెప్పాను. 'దేవహూతీ కపిలుల' సంవాదం అత్యంత పవిత్రమైనది. దీన్నే 'కపిలప్రోక్త యోగశాస్త్రం' అంటారు. ఈ దేవహూతీ కపిలుల సంవాదాన్ని భక్తితో పఠించేవారు, వినేవారు పాపరహితులై పద్మనాభుని పాదపద్మాలు చేరుకుంటారు.

ఈ ఉదంతాన్ని మైత్రేయుడు విదురుడికి, శుకుడు పరీక్షిత్తుకు చెప్పారని సూతమహర్షి శౌనకాదులకు చెప్పాడు. శౌనకాదులు ఎంతో సంతోషించారు. హరికథా సుధారసం ఎంత గ్రోలినా తమకు తనివితీరలేదన్నారు. తరువాతి వృత్తాంతం కూడా చెప్పమన్నారు.

భగవంతుడైన మహావిష్ణువు కార్యార్థంగానే జన్మిస్తాడని కపిలోదయం తెలియజేస్తుంది. మహావిష్ణువు జన్మించినప్పుడల్లా శుభం జరుగుతుందని లోకాలు హర్షిస్తాయి. బ్రహ్మాదులు సైతం విష్ణుదేవుడి అనుగ్రహం కోసం స్వయంగా వచ్చి అతన్ని దర్శించు కుంటారు. కపిల మహర్షి జనన సమయంలో చోటుచేసుకున్న

సంఘటనలే దీనికి తార్కాణం. భగవదర్పిత బుద్ధితో పనిచేస్తే మోక్షం కరతలామలకమని కపిలమహర్షి మాటలు బోధపరుస్తాయి.

జ్ఞానార్జనకోసం కుమారుడైన కపిలుణ్ణి ఆశ్రయించడం దేవహూతి జ్ఞానపిపాసకు అద్దం పడుతుంది. కపిలుడు ఆమెకు చెప్పిన విజ్ఞానాత్మక విషయాలు భక్తిశ్రేష్ఠతను ప్రస్ఫుటం చేస్తాయి. విష్ణువును ఆశ్రయించవలసిన ఆవశ్యకతను, ఆశ్రయించే విధానాన్ని విదితం చేస్తాయి. భగవత్తత్త్వాన్ని బోధపరుస్తాయి. కపిలమహర్షి చెప్పిన నరక, గర్భనరకాలను తలుచుకుంటే ఎవరికైనా భయం కలుగుతుంది. కాబట్టి వాటిని దృష్టిలో పెట్టుకొని పునర్జన్మ లేని స్థితిని పొందేందుకు ఆరాటపడవలసిన ఆవశ్యకత స్ఫురిస్తుంది.

ప్రతివారికీ మూడురకాల బాధలుంటాయి. వాటినే తాపత్రయం అంటారు. అవి ఆధ్యాత్మికము, ఆదిభౌతికము, ఆది దైవికము. ఆధ్యాత్మికమంటే శరీరం వల్ల మనస్సు వల్ల కలిగే బాధలు. ఆది భౌతికమంటే ఇతర ప్రాణుల వల్ల, కలిగే బాధలు. ఆది దైవికమంటే ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే బాధలు. ఈ మూడు రకాల బాధలు నశించాలంటే విష్ణుసేవే శరణ్యమని ప్రహ్లాదుడు తెలియజేశాడు.

'తాపత్రయాభీల దావాగ్నులారునే విష్ణుసేవామృత వృష్టి లేక'

రాజయోగాన్ని అష్టాంగయోగమని కూడా అంటారు. దీనిలో ఎనిమిది అంగాలు ఉంటాయి. అవి యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానము, సమాధి. యమములో ఐదు అంశాలుంటాయి. అవి అహింస, సత్యము, అస్తేయము (దొంగతనం చేయకుండడం), బ్రహ్మచర్యం,

అపరిగ్రహం (వీలైనంతవరకు ఇతరుల నుంచి ఏదీ తీసుకోకుండడం) నియమములో కూడా ఐదు అంశాలుంటాయి. అవి శౌచము (సుచిగా ఉండడం.), సంతోషము (ఎప్పుడూ తృప్తితో జీవిచండం), స్వాధ్యాయం (వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, భాగవతం, రామాయణం మొదలైన పవిత్ర గ్రంథాలను చదివి హృదయంలో నిలుపుకోవడం), తపస్సు, ఈశ్వర ప్రణిదానం (ఎల్లప్పుడూ ఈశ్వర సన్నిధిలో ఉన్నట్టు అనుభూతి చెందడం).

సిద్ధులు ఎనిమిది విధాలు. వీటినే అష్టసిద్ధులని, అష్టమహా సిద్ధులని వ్యవహరిస్తారు. అవి అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యం, ఈశత్వం, వశిత్వం. పంచకోశాలంటే ఐదు కోశాలు. అవి అన్నమయకోశము, ప్రాణమయకోశము, మనోమయ కోశము, విజ్ఞానమయ కోశము, ఆనందమయకోశము. అన్నమయ కోశమంటే అన్నం ద్వారా ఏర్పడిన శరీరం. ప్రాణమయకోశమంటే శరీరానికి ఆధారమైన ప్రాణం. మనోమయకోశమంటే సంకల్ప వికల్పాత్మకమైన బుద్ధి. ఆనందమయకోశమంటే శరీరంలో భగవంతుడు ఆనందంగా నివశించే ప్రదేశం.

– తృతీయస్కంధం సంపూర్ణం –

గృహవైద్యం

1. రాగిపాత్రలో రాత్రంతా నీరుంచి ఉదయమే దానిని త్రాగితే మలబద్ధకం పోతుంది.

2. సాయంత్రం వార్చిన ఉన్నపుగంజిలో రాత్రి మిగిలిన అన్నాన్ని వేసి వుంచి, ఉదయం ఆ అన్నంలో నీరు పోసుకొని కొద్ది ఉప్పువేసుకొని దానిని త్రాగితే మలబద్ధకం పోతుంది.

వార్తలు

1. 17-09-2023 తేది ఆదివారం శ్రీకృష్ణపరమాత్మ అన్నగారైన బలరామ జయన్తి శ్రీశుక బ్రహ్మాశ్రమంలో కిసాన్ మోర్చా వారి ఆధ్వర్యంలో జరిగింది. ఆ సందర్భంగా కిసాన్ మోర్చా వారు 60 ఏండ్లు దాటి ఇప్పటికీ వ్యవసాయం చేస్తున్న తిరుపతి జిల్లాలోని రైతులకు సత్కారం చేశారు. వ్యవసాయాన్ని గురించి కెమికల్స్ ఎరువులు వాడకుండా చేసే పంటల వలన కలిగే ఉపయోగాలను గురించి వక్తలు ఉపన్యసించారు. ఈ కార్యక్రమం అఖిల భారత కిసాన్ మోర్చా సభ్యులు శ్రీ కుమార స్వామి గారి అధ్వర్యంలో జరిగినది. రైతులకు ఆతిథ్యం (భోజనాలు) ఆశ్రమం వారు ఇచ్చారు.

2. 02-10-2023 తేది వినాయక చవితి ఆశ్రమంలో జరిగినది. వినాయక మూర్తికి ఆశ్రమాసులు షోడశోపచారాలతో అర్చనలు చేశారు. భక్తులకు అన్న సంతర్పణ ఆశ్రమం చేసినది.

3. 02-10-2023 తేది మహాత్మాగాంధీ జయన్తి, ప్రపంచ వృద్ధ దినోత్సవం శివనాథపురంలోని అమ్మ ఆశ్రమంలో జరిగినది. పూజ్యశ్రీ స్వాములవారు (శ్రీశుకబ్రహ్మాశ్రమం) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తన సందేశాన్ని ఇచ్చారు.

4. 08-10-2023 తేది నుండి వారం రోజులు గీతాసప్తాహం శ్రీకాళహస్తిలోని ముత్యాలమ్మ గుడి కళ్యాణమండపంలో శ్రీశుకబ్రహ్మాశ్రమం వారు ఏర్పాటు చేశారు. రాజవిద్యా రాజగుహ్యాయోగంపై పూజ్యశ్రీ సర్వాత్మానంద స్వాములవారు ప్రతిరోజు సాయంకాలం ప్రవచనాలు చేశారు. పౌరులు, విద్యావంతులు అధికంగా పాల్గొన్నారు. చివరి రోజు శ్రీకాళహస్తీశ్వర దేవస్థానాల ట్రస్టు బోర్డు అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు గారు స్వాములవారిని సన్మానించారు. ప్రతి రోజు శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం వారు దేవాలయ ప్రసాదాన్ని శ్రోతల కందించారు.

5. నవరాత్రుల సందర్భంగా ఆశ్రమంలో 21 తేదీన సరస్వతి పూజ, 22 తేది దుర్గాష్టమి పూజ, 23 తేది మహర్నవమి లక్ష్మీపూజ 24 తేది విజయదశమి పూజలు జరిగినవి. ఆశ్రమవాసులు, పరిసరవాసులు పాల్గొని 3 రోజులు స్వయంగా అర్చనలు చేసుకొనినారు. ఆశ్రమంవారు సౌభాగ్యవతులకు చీరలు ఇచ్చినారు.

6. ఆశ్రమ కంటి ఆసుపత్రిలో సెప్టెంబరు నెలలో ఓ.పి. విభాగంలో **361** మందికి కంటి పరీక్షలు చేయబడినవి. సర్జరీ విభాగంలో **82** మందికి కళ్ళలో పొరలను తొలగించి లెన్సు అమర్చబడినవి **69** మందికి ఉచితంగా కళ్ళద్దాలు ఇవ్వబడినవి.

[illegible]

[illegible]

అరిజోనా స్టేట్‌లో ఫీనిక్స్ సిటీలో శ్రీమతి [illegible] గారి ఆధ్వర్యంలో
శ్రీరామచంద్రగారి ఇంటిలో ప్రవచనం అనంతరం స్వామీజీ మరియు భక్తులు

అర్కాన్స్ స్టేట్ బెంటన్ విల్ సిటీలో గీతా మందిరంలో ప్రవచనానంతరం
భక్తులతో స్వాములవారి చిత్రం

Regd.No. TRP / 123 / 2021 - 23 November 2023 Rs.10/- R.No.8139/63

Date of Publication 26-10-2023, Permitted to post : 29th, 30th every month.

ఈ పేజీ స్థల దాతలు

సుభద్రా చారిటబుల్ ట్రస్టు

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం